ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Reg. R. 309.
Office—Third Line—72126

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * *

సంపుటి : 9 సంచిక 55 * సికిందరాబాద్ 26—11—1968 మంగళవారం * 6 పేజీలు : 12 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	శాశ్వత చిరునామా ద్వారా	పోస్టు ద్వారా	నివాసం ద్వారా
ఒక నెలకు	3—75	4—25	4—90
మూడు నెలలకు	11—00	13—00	14—50
అర్ధ సంవత్సరానికి	21—50	25—50	28—50
సంవత్సరానికి	42—00	50—00	56—00

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

శీతాకాలానికి కొత్తస్టాక్ ఇప్పుడే వచ్చింది
రేమండ్ & మోడెల్లా నిట్టింగ్ ఊలు
ప్రత్యేక రకము.
బుల్‌చంద్ అండ్ కంపెనీ
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్ : 41234.
(KHAN & SONS)

రూపాయివిలువతగ్గించేప్రసక్తిలేదని మొరార్జీదేశాయ్‌స్పష్టీకరణ

అంతర్జాతీయ ద్రవ్యపరిస్థితి క్లిష్టత వల్ల ఎగుమతులు, విదేశసహాయం కూడాతగ్గకపోవచ్చునిఆశాభావం

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి.టి.ఐ)

అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితికి సంబంధించి ఇటీవల ఏర్పడిన చిక్కుల ఫలితంగా మనరూపాయిమారక విలువను మార్చుకోవడమనే ప్రసక్తి లేదని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు అసందర్భంగా ప్రకటించారు.

వాయిదా వ్యాపారంవల్ల అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థపై పడుతున్న ఒత్తిడుల ప్రభావం మన ఆర్థిక వ్యవస్థపై చెప్పుకోతగినంత ఉండకపోవచ్చునని నేడు పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తూ శ్రీ దేశాయ్ చెప్పారు.

అధికారయుతంగా లావాదేవీలు జరిపేటప్పుడు ఇంతవరకూ ఉన్నట్టుగానే వాయిదా వ్యాపార ప్రభావం లేకుండా మన ఎగుమతులకు రక్షణకల్పిస్తూనే ఉంటామని ఆయన చెప్పారు.

పశ్చిమజర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ దేశాలు తమ చెల్లింపుల పరిస్థితిని చక్కదిద్దుకోవడానికి గైకొన్న చర్యలపట్ల ఆయన హర్షం ప్రకటించారు. విశేష మారక ద్రవ్య పరిస్థితికి సంబంధించి ఏర్పడిన వ్యత్యాసాలను తగ్గించుకోవడానికి ఆ దేశాలు గైకొన్న చర్యలు హర్షణీయమేనని, అయితే భారత్ తదితర వర్తమానదేశాలు కేవలం ఎగుమతులపై ఆంక్షలు లేకుండా ఆ దేశాలు మిగిలాయిస్తే బాగుంటుందనీ ఆయన అన్నారు.

దిగుమతులపై బ్రిటిష్ ప్రభుత్వం అమలు జరిపే పరిమితుల విధింపుపథకం వల్ల టెక్స్‌టైల్స్‌ను చెందిన మన ఎగుమతులు కొంతవరకూ దెబ్బతింటాయి. కాబట్టి ఇతర దేశాలు గైకొనే ఆంక్షల వల్ల మన ఎగుమతులు దెబ్బతినడానికి సహజంగా మనం కోరతాము. ఇక ఫ్రాన్స్ విషయం చూస్తే ఆ దేశంతో మరకు పెద్దగా వాణిజ్య సంబంధాలు లేవు. అయినప్పటికీ వర్ధమాన దేశాల ఎగుమతులన్నిటినిఅంక్షల నుండి మినహాయించడం వాంఛనీయమనేదే మన సూచన అని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ వాణిజ్యానికి, చెల్లింపుల పరిస్థితికి బలం చేకూర్చే రీతిలోనూ వాయిదా వ్యాపారంవల్ల కలిగే దుష్ప్రభావాలను పోగొట్టే రీతిలోనూ అంతర్జాతీయ ద్రవ్య విధానాన్ని సంస్కరించవలసిన సూచనలు కాలంగా వస్తున్నది. ఇటీవలసంక్షోభం కూడా ఆ సంస్కరణ అవశ్యకతనే సూచిస్తున్నదని ఆయన చెప్పారు.

నిధులు లభించేసుకోవడానికి గాను ప్రత్యేక హక్కులు కల్పిస్తూ అంతర్జాతీయ ద్రవ్యనిధి గవర్నర్ల బోర్డు సూచించిన పథకాన్ని భారత ప్రభుత్వం పూర్తిగా బలపరుస్తున్నదని ఆ పథకాన్ని త్వరితగతిలో అమలు పరచవలసిన ఆవశ్యకత ఇటీవలి పరిణామాలవల్ల మరింత హెచ్చినది. తదనుగుణంగా ఆ పథకం అమలు కార్యక్రమాన్ని చేపడతారని ఆశిస్తున్నానని శ్రీ దేశాయ్ చెప్పారు.

అంతర్జాతీయ ద్రవ్యపరిస్థితి ఇంకా ఒక నిర్దిష్టమైన రూపం దిద్దుకోలేదు. అయితే ఇంతవరకూ సంభవించిన పరిణామాలపై మాను అవిగంగా అంచనా వేస్తున్నట్టు శ్రీ దేశాయ్ వివరించారు.

వర్ధమానదేశాలు అంతర్జాతీయ సహకారం ఇంతో ధికంగా లభించేటట్టు చర్యలు గైకొనాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

అంతర్జాతీయాభివృద్ధి సంస్థకు అమెరికా నిధులు అందజేయడంలో ఆలస్యమైనప్పటికి కెనడా ఆలోటును భర్తీ చేయడం హర్షదాయకం. ఇటీవలి పరిణామాలవల్ల ఇతర దేశాలు కూడా ముందుకు రాని పరిస్థితి ఏర్పడదనే ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

కేలప్పన్ నిరాహారదీక్ష విరమణ

దేవాలయ ప్రాంతంలోపోలీసులు ప్రవేశించరాదని కోర్టు ఆదేశం

కాలికట్, నవంబర్ 25 (పిటిఐ)

కెథోలికేతరులుకాని, ప్రభుత్వ ఉద్యోగులుకాని డిసెంబర్ 8వ తేదీ దాకా కాలికట్ దేవాలయ ప్రాంతంలోకి ప్రవేశించరాదని పెరిందల్‌మన్నా మున్సిఫ్ కోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వు జారీచేసినది. ఆ తేదీవరకు ప్రజలు దేవస్థానం పూజలు ఆరాధన జరుపుకొనడానికి అనుమతిస్తారు.

కోర్టుపై విధంగా ఇంజంక్షన్ ఉత్తర్వు జారీచేసిన అవతరం, ప్రముఖ సర్వోదయ నాయకుడు శ్రీ కె. కేలప్పన్ నేడు మూడవరోజున నిరాహారదీక్ష విరమించారు.

పూంజార్‌లో లారీఛార్జి సంఘటనలను గురించి న్యాయవిచారణ జరగాలని కోరుతూ మార్క్సిస్టు నాయకుడు [illegible] ఇక్కడ పెక్రటేరియట్ ముందు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

కేరళ మంత్రులకు సాయుధ పోలీసు రక్షణ

త్రివేంద్రం, నవంబర్ 25 (పి.టి.ఐ)

కేరళ మంత్రులు రాష్ట్రంలో పర్యటనలపై వెళ్లినప్పుడు వారికి సాయుధ పోలీసు రక్షణ కల్పించాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించినది.

గత కొన్ని రోజులలో రాష్ట్రంలోని రెండు పోలీసు స్టేషనులపై సాయుధ దాడి జరిగిన దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

సింహళ ప్రధాని రేపే ఢిల్లీ చేరిక

కొలంబో, నవంబర్ 25 (యు.ఎస్.ఐ)

సింహాల ప్రధాని డడ్లీ సేనా నాయకె ఈ నెల 27వ తేదీన బయలుదేరి బొంబాయి వెళ్లారు అదే రోజు ఢిల్లీ చేరతారు భారత దేశంలో ఆయన ఎనిమిది రోజులపాటు పర్యటిస్తారు.

ఈనెల 28వ తేదీ ప్రధాని ఇందిరా గాంధీతో చర్చలు ప్రారంభిస్తారు. డిసెంబరు 4వ తేదీ తిరిగి సింహళ చేరుతారు.

ఫ్రాంక్, స్టెర్లింగ్‌లపై ఒత్తిడి తగ్గుదల

లండన్, నవంబర్ 25 (రాయిటర్)

గతవారపు క్లిష్టపరిస్థితి అనంతరం ఇప్పుడు ఫ్రాంక్, స్టెర్లింగ్ రెండింటిపై కూడా ఒత్తిడి తగ్గినది అయితే ఇంకా సమస్య శాశ్వతంగా పరిష్కారంకాలేదు గనుక ద్రవ్య వ్యాపారులు ఈ రెండు కరెన్సీల కొనుగోలు విషయంలో ఇంకా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.

యుద్ధవిరమణకు నాగా 'విప్లవ ప్రభుత్వ' మద్దతు

సర్వోదయ నాయకుడు డాక్టర్ ఆరామ్ వివరణ

షిల్లాంగ్ నవంబర్ 25 (పి.టి.ఐ)

కమ్యూనిస్టు చైనా నుండిగాని, పాకిస్తాన్ నుండిగాని తాము ఆయుధ సహాయాన్ని స్వీకరించబోమని నాగా అజ్ఞాత నాయకులు "విప్లవ ప్రభుత్వం" స్పష్టంచేసారని

నాగాలాండ్ శాంతి పర్యవేక్షణ బృందం నాయకుడైన సర్వోదయవాది డాక్టర్ ఆరామ్ నేడిక్కడ పై విషయం చెప్పారు.

నాగాలాండ్‌లో శాంతి సంరక్షణకు, యుద్ధవిరమణకు 'విప్లవ ప్రభుత్వం" పూర్తి మద్దతు ఇస్తున్నారని డాక్టర్ ఆరామ్ చెప్పారు.

2800 తెలంగాణా ఉద్యోగాలలో ఇతర ప్రాంతీయుల నియామకం

మంత్రి వెల్లడి: పెద్దగా అసౌకర్యం కలగకుండా పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25

తెలంగాణాలో ముల్కీలకు రిజర్వు చేసిన 2800 ఉద్యోగాలను ఇతర ప్రాంతాల వారికి ఇవ్వడమైనదనీ, పెద్దగా అసౌకర్యం కలగకుండా ఈ పరిస్థితిని సరిదిద్దడం ఎలాగన్న విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు లేజిస్లేటివ్ ప్రశ్నోత్తరాల సమయ లో ప్రకటించారు.

ముఖ్యమంత్రి తరఫున ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ రాజు పై విధంగా అన్నారు.

తెలంగాణా ప్రాంతీయులకు కేటాయించిన టేచరు ఉద్యోగాలలో అప్పుడున్న ఇతర ప్రాంతీయులందరిని తీసివేయాలని లోగడ గైకొన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఇప్పుడు మార్చుకున్నదనీ, యోగ్యతలన్నీ ఉన్న అభ్యర్థులు ఎక్కువమంది తెలంగాణా ప్రాంతీయులలో లభించక పోవడమే ఇందుకు కారణమని శ్రీ రాజు వివరించారు.

ముల్కీ నిబంధనలను మరో ఐదు సంవత్సరాలపాటు పొడిగించడానికి ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని శ్రీ రాజు సమర్థించారు.

రాష్ట్రావతరణ జరిగిన పది సంవత్సరాల తర్వాత కూడా తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉండడమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

ముల్కీ నిబంధనలను మరో ఐదు సంవత్సరాలపాటు పొడిగించడానికి, రెండుప్రాంతాల భావ సమైక్యానికి ముడిపెట్టవద్దని మంత్రి సభ్యులకు విజ్ఞప్తి చేసారు.

ముల్కీ నిబంధనల పొడిగింపు అత్యంత పరిమిత ప్రయోజనాన్ని ఆశించి నట్టుకే చేయడమైనది. నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, కానిస్టేబుళ్లకు మట్టుకే ఈ నిబంధన వర్తిస్తుందిగాని ఇతర ఉన్నతోద్యోగాలకు కాదు అని ఆయన వివరించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో 40 నిమిషాల సేపు ఈ విషయమై ఇంచుమించు చర్చ జరిగినట్లయింది. నిబంధన పొడిగింపును తెలంగాణా ప్రాంత సభ్యులందరూ సమర్థిస్తూమాట్లాడారు. ఆంధ్ర ప్రాంత సభ్యులుమట్టుకు తెలంగాణా వారికి ప్రత్యేక సదుపాయాలు ఉండాలని అంగీకరిస్తూ ఇలాఇచ్చే సౌకర్యాలు ఉభయప్రాంతాలమధ్య భావసమైక్యానికి భంగం కలిగించకూడదని అన్నారు. ప్రభుత్వం గైకొనే ఏ చర్య కూడా ఉభయ ప్రాంతాల ఉద్యోగుల మధ్య అసూయలకు తావుఇవ్వకూడదనికూడా ఆంధ్ర సభ్యులు సూచించారు.

చాలా సంవత్సరాలపాటు ఉద్యోగాలు చేసి వారిని అధిక సంఖ్యలో తొలగించకూడదని ఆంధ్ర ప్రాంత సభ్యులు, తెలంగాణా ప్రాంత సభ్యులు కూడా కోరారు.

ఒక్కసారిగా తీసివేయడం వల్ల ఇంత మందికి కలిగే ఇబ్బందులను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, ఏతే అమలులో ఉన్న నిబంధనలను పాటించడం తప్పించి మార్గాంతరం లేదనీ శ్రీ రాజు అన్నారు.

"నిబంధనలను పాటించి తీరవలసిందే మార్గాంతరంలేదు" అని ఆయన అన్నారు.

(శ్రీ ఎ. మాధవరావు (జనసంఘం). శ్రీ సి.వి.కె.రావు (ఇండిపెండెంట్). శ్రీ ఆర్. మహానంద (మితవాద కమ్యూనిస్టు), లేవనెత్తిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ముల్కీ నిబంధనలు వచ్చే మార్చి నెల 21వ తేదీన అంతమౌతాయని, ఈ నిబంధనలనుఆఖరుసారిగా ఐదు సంవత్సరాల పాటు పొడిగించవలసిందని కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసినదనీ శ్రీ రాజు చెప్పారు.) ఒకసారి ఈ నిబంధనలను మొదటిసారి పొడిగించారు. ఆంధ్రప్రాంతం వెనుకబడిన ప్రాంతంకాదని భావించినందున అక్కడ ఇటువంటి నిబంధన అవసరం లేదని శ్రీ రాజు చెప్పారు.

పది సంవత్సరాలకు క్రితం తెలంగాణా ప్రాంతంలో అప్పుడు సరైన అభ్యర్థులు లేనందున ఆంధ్రప్రాంతం నుండి వచ్చినవారికి ఉద్యోగాలు ఇచ్చారని ఇప్పుడు వారిని తీసివేస్తే ఇతర ప్రభుత్వోద్యోగాలకు ఇప్పుడు వారి వయస్సు మించిపోయిందని, ప్రభుత్వం ఈనాడు వారందరిని ఉద్యోగాలనుండి తీసివేస్తే ఏమౌతుందని

(మిగత 2వ పేజీలో)

సాంఘిక ప్రయోజనాలకు ప్రాధాన్యమిచ్చే చిత్రాలు

నిర్మాతలు ఇతోధికంగా నిర్మించాలని రాష్ట్రపతి సూచన : జాతీయ అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పిటిఐ)

దేశంలో ఫిలిం పరిశ్రమ స్థితిని గురించి విమర్శనా దృష్టితోను, బుద్ధి కుశలతతోను పరిశీలించడం అవసరమని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు ఉద్బోధించారు.

గత సంవత్సరపు వివాదం వల్ల పరిశ్రమకు సంభవించిన నష్టం నుండి పరిశ్రమ రంగం తేరుకున్నప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం తొలగలేదని ఆయన అన్నారు.

గడచిన సంవత్సరంలో అత్యుత్తమమైనవిగా నిర్ణయింపబడిన చిత్రాల నిర్మాతలు, దర్శకులు, కళాకారుల జాతీయ అవార్డులను ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి అనంతశ్రీకర కళా మాధ్యంగా భారతీయ చలనచిత్ర పరిశ్రమ తన సృజనాత్మకతను, ప్రయోజకత్వాన్ని నిలబెట్టుకోవాలంటేసంఘం పట్ల, మానవస్థితిగతులపట్ల తన బాధ్యతను గుర్తుంచుకొని ముందుకు సాగవలసి ఉంటుందని అన్నారు. సమకాలీన సమస్యలను నైతిక సైద్ధాంతిక దృక్పథంలో పాల్గొనడానికి భారతీయసినిమా సంసిద్ధం కావాలన్నారు.

మౌలికమైన ఈ మానవ లక్ష్యాన్ని కళాలక్ష్యాన్ని మనం సాధించలేక పోతున్నామంటే పరిస్థితిని కూలంకషంగా పరిశీలించి భారతీయ సినిమాను పీడిస్తున్న అవరోధాలను సవరించు తొలగించాలన్నారు.

రాష్ట్రపతి 26 మంది నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, గాయకులు, కథానాయక విభాగ రచయితలు, ఛాయాగ్రాహకులకు బంగారు పతకాలను అందజేశారు. ఉత్తమనటిగా శ్రీమతి నర్గిస్‌కు "ఊర్వశి అవార్డు"ను, ఉత్తమ నటుడుగా శ్రీ ఉత్తమ్‌కుమార్‌కు "భరత అవార్డు"ను రాష్ట్రపతి అందజేశారు. ఈసారి ఈఅవార్డులు ఈయేడు కొత్తగా ఏర్పాటయినవి.

ఈసారి ఈఅవార్డులను పొందినవారిని అభినందిస్తూ రాష్ట్రపతి ఈ అవార్డులు తెలుగు ఫిల్మ్‌లు సాంకేతికంగా, కళాత్మకంగా, ప్రయోజనాత్మకంగా అభివృద్ధిచెందడానికి తోడ్పడు చేయాలని అన్నారు.

ఫిలిమ్ పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం అనేకరకాల ప్రోత్సాహాలలో ఒకటిమాత్రమేనని, నిజమైన అభివృద్ధి పరిశ్రమలోని వారి సృజనాత్మక శక్తిపై ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి అన్నారు. ప్రభుత్వప్రోత్సాహాన్ని ప్రతిఫలంగానాక, కళాకారులు, సాంస్కృతికవేత్తలు ప్రయోజనాత్మక శక్తికి ప్రశంసాసూచకంగా మాత్రమే గ్రహించాలని అన్నారు.

సాంఘిక ప్రయోజనం

రాష్ట్రపతి తమ ప్రసంగంలో భారతీయ చలన చిత్ర పరిశ్రమ చరిత్రను వివరిస్తూ ఆరంభదినాలలో చలన చిత్రాలలో సాంఘిక ప్రయోజనానికి అత్యధిక ప్రాధాన్యం లభిస్తూ ఉండేదని అన్నారు. తర్వాత సాంఘిక ప్రయోజనం విస్మరణకు లోబడి రెండవ స్థానానికి దిగజారినది. సాంకేతికంగా ఈ మధ్య కాలంలో ఎంతో అభివృద్ధి సాధించడం జరిగినప్పటికీ ఇతివృత్తం విషయంలో భారతీయ పిల్లలు ఏ మాత్రమైన పరిణతి సాధించాయా అన్నది అనుమానాస్పదమే. మన దేశంలో తగినన్ని సినిమా థియేటర్లు లేనప్పటికీ ఏడాదికి పంద కోట్లమంది సినిమాలు చూస్తున్నారంటే సినిమాకళ ఎంత ప్రభావ వంతమైనదో స్పష్టమవుతుందని అంటూ ఫిలిమ్ నిర్మాత చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

దేశీయఫిలింరంగంలో నేడు అత్యంత ప్రశంసనీయమైన పరిణామం చిన్న నిడివి చిత్రాలని, ఈ చిన్న నిడివి చిత్రాలు, కథా చిత్రాలకు అనుబంధాలుగానాక, స్వతంత్ర వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఈ రంగంలో అనేకులు చేసిన ప్రయోగాత్మక కృషి సమకాలీన సమాజంపట్ల ఈ డ్యాక్యుమెంటరీ నిర్మాతలు చూపిన అపరిమిత ఆసక్తి జాతీయ సినిమా రంగాన్ని ప్రభావితం చేయగల నూతన శక్తుల ఆవిర్భావానికి కారణభూతం కాగలదన్నారు.

ఆర్థిక ప్రలోభాలు

ఆరంభంలో కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా మాట్లాడుతూ ఆర్థిక ప్రలోభాలు కళాత్మక విలువలకుచలన చిత్ర నిర్మాత దిశోదశలాచేసేవిధంగా చేస్తున్న న్యాయని అన్నారు. చలన చిత్రాలలో వ్యాపార ధోరణులను అరికట్టడంలో పరిశ్రమ, రాష్ట్రప్రభుత్వాలు కూడా సహకరించాలని అన్నారు ఫిలిమ్ కౌన్సిల్ ఇందుకు ఉపయోగపడగల యంత్రాంగం కాగలదని ఆయన అన్నారు.

మధులిమాయేవిరమణకు సుప్రీమ్ కోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి.టి.ఐ)

పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయేను, శ్రీ యదువంశను విడుదల చేయవలసిందిగా సుప్రీం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసినది.

మాంఘీర్ సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ ఉత్తర్వుపై వీరిద్దరూ నిర్బంధంలో ఉన్నారు.

విద్యాశాఖ డైరెక్టర్‌గా బి. ప్రతాపరెడ్డి

హైదరాబాదు, నవంబర్ 25

రెవెన్యూ శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్న శ్రీ బి. ప్రతాపరెడ్డిని విద్యాశాఖ డైరెక్టర్‌గా నియమించినట్టు అధికారికంగా ప్రకటించారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎల్. బుల్లయ్యను ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా నియమించినందువల్ల ఈ ఖాళీ ఏర్పడినది.

తీవ్రవాద కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలి

అసెంబ్లీలో గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో కాంగ్రెస్ సభ్యుని సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25

నల్లగొండ జిల్లాలో తీవ్రవాద కమ్యూనిస్టులు ఒక పథకం ప్రకారం రాజకీయ రంగంలో సాగిస్తున్న గుండాగిరి చర్యలను అణచి వేయ వలసిందిగా అసెంబ్లీలో నేడు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. వాసుదేవరావు, ప్రభుత్వాన్ని కోరారు.

ఉభయ సభల సంయుక్త సమావేశములో ప్రసంగించిన గవర్నరు చేసిన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ, హుజూర్‌నగర్ ప్రజాస్వామ్యంలో విశ్వాసమే లేని పార్టీకి పరిగణన ఇవ్వడం వట్టి శ్రీ వాసుదేవరావు తన ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతిలో ప్రజలకు గల విశ్వాసాన్ని గతితప్పేయడానికి కమ్యూనిస్టు తీవ్రవాదులు యత్నిస్తున్నారని, అట్టి పరిస్థితులలో ఈ పార్టీని ఎందుకు నిషేధించరాదని ఆయన ప్రశ్నించారు.

ప్రజా తిరుగుబాటాన్ని, మన ప్రజాస్వామ్యాన్ని చిన్నాభిన్నం చేస్తున్న తీవ్రవాదుల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభించాలని ఆయన కోరారు.

తీవ్రవాద పార్టీతోబాటు ఆంధ్ర, తెలుగు వారి పత్రికను అణచి వేయాలని కోరుతూ ఆ పత్రిక ప్రజలను హింసా చర్యలకు రెచ్చగొడుతున్నదని ఆ సభ్యుడు ఆరోపించారు.

తెలంగాణా పోరాటం పునరావరం కాకుండా చూడాలని [illegible]

నిశితంగా విమర్శిస్తూ నిజాం నియంతృత్వ పాలనను వ్యతిరేకించడానికి ఉద్దేశించిన ఆ పోరాటంలో తాను పాల్గొన్నానని, పరిశీలన చర్య తదుపరి దీనిని పక్షమార్గం పట్టించాలని ఈ కాంగ్రెస్ సభ్యుడు పేర్కొన్నారు.

తెలంగాణా ఆర్థికాభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతీయాభిమానాల ప్రస్తావన ను ఆయన విమర్శించారు.

తెలంగాణాలో అభివృద్ధి ప్రజలు ఆశించినంత మేరకు లేదనేది వాస్తవమే అని, ప్రజాభీష్టాలను రూపొందించే సందర్భంలో తెలంగాణా వంటి వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేకావసరాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలనీ, రాష్ట్రములోని ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి కృషి చేయాలనీ ఆయన అన్నారు.

30 కోట్ల 50 లక్షల మేరకు ఉన్న తెలంగాణా మిగులు నిధులు జాతీయ ప్రయోజనాలతో తెలంగాణా కోరకే ఖర్చు చేయగలమని గవర్నర్ తమ ప్రసంగంలో జరిపిన హామీకి కృతజ్ఞత తెలుపుతూ, తెలంగాణాకు ప్రత్యేక తక్కువ అవసరం లేదని శ్రీ వాసుదేవరావు అన్నారు.

రాష్ట్రపతి అనావృష్టిని ప్రస్తావిస్తూ, కాలువల ద్వారా నీటిపారుదల పథకాలు

(మిగతా 6 వ పేజీలో)

ఆర్థిక చిక్కులలోఉన్న పత్రికలకు సహాయం

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి.టి.ఐ)

గుజరాత్‌లోని "లోక్‌సత్త", "జనసత్త" పత్రికలకు 2లక్షల రూపాయలు ఇచ్చినట్లే ఆర్థికంగాచిక్కులు అనుభవిస్తున్న ఇతర పత్రికలకు సహాయంచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర సమాచారమంత్రి శ్రీమతి నందినీ సత్పథి లోక్‌సభలో ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పి ఉంటారు.

గుజరాత్ పత్రికలకు సహాయంచేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రి సమర్థించారు. పత్రికారంగంలో సిద్ధాంతి ధోరణులను అరికట్టేటందుకు ప్రభుత్వం ఇలా నిర్ణయం చేసినట్లుగా ఆయన అన్నారు.

ఐజే, జనాధిపత్యోద్యమాన్ని ఇతర పత్రికలకుకూడా సహాయంచేస్తారా అని కొందరు సభ్యులు ప్రశ్నించగా, ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రిసమాధానం చెప్పారు.

హంగెరీ మాజీఅధ్యక్షుని మరణం

బుడాపెస్ట్, నవంబర్ 25 (ఎ.ఎఫ్.ఐ)

హంగెరీ మాజీ అధ్యక్షుడు ఇస్తాన్ జోబీ దీర్ఘకాలం బాధితో తీసుకొని నిన్న ఉదయం మరణించారు.

జాండ్-6 సేకరించిన విలువైన సమాచారం

మాస్కో, నవంబర్ 25 (యు.ఎస్.ఐ)

మానవుడు చంద్రమండలంలో దిగడానికి ముందు జరపవలసిన పనిన్ని పరీక్షలలో అతి ముఖ్యమైన జాండ్-6 నోదనీయోగకలదన్యసాధ్యంగా జరిపినదని రష్యా నేడు వెల్లడించినది.

ఈ సమాచారం కమ్యూనిస్టు పార్టీ దినపత్రిక ప్రవదాలో ప్రచురితమైనది. ఈపరీక్షా ప్రయోగాలవల్ల చంద్రునికి దగ్గరగా పరిభ్రమించే ఉపగ్రహాల కక్ష్యలలో సర్దుబాట్లు చేయడానికి, చంద్రోపరితలానికి అనుగుణంగా ఉపగ్రహం గతిని మార్చడానికి సావకాశం ఏర్పడుతుంది.

ఈ ఉపగ్రహం తన పరిభ్రమణ మండలాన్ని, చంద్రోపరితల తత్వాన్ని, చంద్ర గర్భతత్వాన్ని, పరిశీలించిన తర్వాత నేలకు తిరిగివచ్చినదని ప్రవదా వ్రాసినది.

భూమిపై నుండి పరిశీలించడానికి అవకాశంలేని చంద్రుని, భాగాలను సైతం జాండ్-6 పరిశీలించి ఎంతో అమూల్యమైన సమాచారాన్ని సేకరించినది. చంద్రుని ఆవలిపట్టు ప్రత్యేకపు ప్రత్యేకతల వెన్నిటినో కనిపెట్టినది.

"అభివృద్ధిగతిపరిశీలనే మక్‌నమారా లక్ష్యం"

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుని పర్యటనపై మొరార్జీదేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి. టి. ఐ.)

సాలుగవ ప్రణాళికకు కాక మరోదానికి లభించవలసే సహాయానికి సంబంధించిన నిర్దిష్ట ప్రతిపాదనలపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు మక్‌నమారాతో చర్చలు జరపలేదని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ మక్‌నమారా ఇటీవల మన దేశంలో జరిపిన పర్యటనకు సంబంధించి శ్రీశివచంద్రయా అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని గురించీ, ప్రస్తుత సమస్యల గురించీ, ఇకముందు చేపట్టేలభీ వృద్ధి కార్యక్రమాలలో దానిని ముందుగా చెట్టాలనే దానిని గురించీ స్వయంగా తెలుసుకొనే నిమిత్తం మక్‌నమారా

(మిగతా 4వ పేజీలో)

నూతన దుకాణానికి దయచేయండి
వివాహములు శుభ కార్యములకు
బనారసు చీరెలు
కంచి ధర్మవరం పట్టు చీరెలు మరియు చేనేత నూలు చీరెలు
అల్పధరకములతో విరివిగా సాటి ఎల్పింది
శ్రీనివాస బనారస్ సిల్క్ హౌస్
8-3-586, జనరల్ బజార్, ఫోన్: 77311
గద్వాల దుకాణం, సికింద్రాబాద్
సరసమైన ధరలు, నాణ్యమైన వస్త్రాలు

పంచాంగం

మంగళవారం, నవంబరు 26

శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుక్ల సప్తమి గం. 7-20 నిల వరకు. తదుపరి అష్టమి ధనిష్ఠ రాత్రి గం.8-32 వరకు. స్వాతి శతభిషం వర్జ్యం రాత్రి (తెల్లవారుజామున) గం. 3/11 నుండి గం. 5-26 నిల వరకు.

దుర్ముహూర్తం యూ సర్వసాధారణముగా శుభము.

ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, గృహప్రవేశ మహోత్సవములకూ, వ్యాపార సంబంధ విషయములకూ, స్పెక్యులేషన్‌కూ, వివాహ సంబంధ విషయములకూ శుభము.

ప్రయాణ సాయం సమయములు బహిరంగ సభలకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ మాత్రమే శుభము. వివాహములు, ఉపనయనములలోనూ, గృహములు భూములు కొనుగోలు చేయుటలోనూ జాగ్రత్త అవసరము.

వ్యాపారరంగం;- వెండిబంగారములు, యథాతథముగానుండును. పప్పులు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార, స్టాకులు, షేర్ల ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం నవంబర్ 26

ఉపేక్షించదగని కేరళ సంఘటనలు

మనరాష్ట్రంలో అరాచకప్రియుల చర్యలకు కొంతలో కొంత సహకారం, ఆశ్రయం,- రెండూ లభించేజిల్లా ఒకేఒకటి ఉన్నది. అది నల్గొండ. వాళ్ల కైవసంలో మొత్తంజిల్లా ఉన్నదని ఎవరూ అనలేరు. కొన్నికొన్ని ప్రాంతాలలో వాళ్ల పలుకుబడి ఎక్కువ.

ఉత్తరదిశ కోనలో ఉన్న పార్వతీపురం తాలూకాను అనుకుని సాంద్రమైన అటవీప్రాంతం ఉన్నది. నిర్దిష్టమైన పేరు ఏదైనప్పటికీ, అక్కడ కోయజాతివారు జీవిస్తున్నారు. వాళ్లను అరాచకచర్యలకు పురిగొల్పి శాంతిభద్రతలను భగ్నంచేయడానికి కమ్యూనిస్టులు అమధ్య ప్రయత్నించారు. సహజంగా శాంతియుతజీవనాన్ని గడిపే అక్కడి గిరిజనులను నేర్పుగా వినియోగించుకుని తమకు బలీయమైన స్థావరాలను ఏర్పరచుకోవాలని పథకంవేసిన నాయకులు కమ్యూనిస్టులవునా,— కాదా— అంటే, చెప్పడం కష్టం.

పై రెండు ప్రాంతాలనూ మినహాయిస్తే, మనరాష్ట్రంలో ఉగ్ర- కమ్యూనిస్టులకు వసతినిచ్చే ప్రాంతాలు ఇంచుమించు లేవనవచ్చును.

నల్గొండ జిల్లాలోని కొన్ని గ్రామాలను ముఖ్యమంత్రి యిటీవల కాలినడకన పర్యటించి, గ్రామీణులకు ధైర్యాన్ని నూరిపోశారు. అరాచక పరాణులను హెచ్చరించారు.

అదిమన రాష్ట్రంసంగతి. అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదిగనుక, అరాచకప్రియుల ప్రాబల్యవిస్తరణకు అంతగా అవకాశం ఉండదు.

కాని— కేరళలో మార్క్సిస్టుశాఖ కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నారు. ప్రభుతను కొనసాగిస్తున్నారు. నక్సల్‌బరీలో ప్రయోగాత్మకమైన ఉద్యమాన్ని నడిపిన ఘాతకులు చివరకు శృంగభంగంచెంది,— కొంతకాలంపాటు విశ్రాంతి తీసుకున్నారు. తమ ఉద్యమాన్ని మళ్లీ కొనసాగించడానికి అనువైన ప్రాంతంకోసం దేశాన్ని కలయచూసి, తుదకు కేరళను వరించినట్లు యిటీవల సంఘటనలు రుజువుచేస్తున్నవి.

గడచినవారంలో కేరళలో అమానుషచర్యలు రెండు జరిగాయి. సంవిధానం మారింది. పోలీసు స్టేషనులపై దాడులు ప్రారంభమైనవా? మొదట చెల్లిచెరి స్టేషనుపై తుంటరుల సమూహం దాడిచేశారుగాని ప్రయోజనం లేకపోయింది, అప్రమత్తంగాఉన్న పోలీసులఘాటికి తట్టుకోలేక పలాయనం చిత్తగించారు. రెండవదాడి 23 24 వేకువజామున వైనాడ్ పరిధిలోని పులపల్లి పోలీసుస్టేషనుపై జరిగింది. మారుమూల ఉన్న స్టేషనుగనుక, దుండగీడులు కొంత హాని చేయగల్గారు.

దుండగీడులసంఖ్య మూడువందలని అంచనా. స్టేషన్ వైర్‌లెస్ ఆపరేటరును వధించారు. సబ్ ఇన్‌స్పెక్టరుతో సహా ఐదుగురుని గాయపర్చారు. మొదటి వార్తలను పరికిస్తే, పోలీసు ఆయుధాలను దొంగిలించారో—లేదో— ఆ ప్రసక్తి లేదు.

ఇవి ఉపేక్షించదగిన సంఘటనలు కావు. ఆందోళనకరమైనవి. దుండగీడులు శిక్షణపొందిన గెరిల్లాలని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఎవరువాళ్లు? పోలీసు స్టేషన్లనే ఎన్నుకోవడంలో ప్రత్యేకత ఉన్నది; పద్ధతి ఉన్నది. ఓంప్రథమం వైర్‌లెస్ యంత్రాంగాన్ని ధ్వంసం చేశారు. వాళ్ల రాకతెలియచెప్పడానికి అవకాశం లేకుండా, వైర్‌లెస్, టెలిఫోను, మొదలైనవాటిని ధ్వంసంచేయడం వాళ్ల మొదటి చర్య. సంఘవిద్రోహుల పద్ధతులవి. గెరిల్లాలకు నేర్పే మొదటి పాఠాలవి.

బెంగాల్‌లో విద్యుచ్ఛక్తి "ట్రాన్స్‌మిషన్ టవర్స్‌ను నేర్పుగా కూలదోశారు. కేరళలో పోలీసు స్టేషన్లపై దాడి చేస్తున్నారు. అప్పుడు ఆయుధాలను సేకరించవచ్చును; పరిసర ప్రాంతాలను దోపిడీ చేయవచ్చును.

ఇది గెరిల్లాఉద్యమానికి నాంది కాదనుకునేవారికి కమ్యూనిస్టు పద్ధతులనుగురించి ఓనమాలు తెలియవని నిరాఘాటంగా చెప్పవచ్చును.

శ్రీ నంబూద్రిపాద్‌గారు "అతివాద కమ్యూనిస్టు." అంతకుమించి ఆయన ధ్యేయాన్ని, ఆశయాలను అంచనా వేయడం అసాధ్యం. కాకలుతీరిన కమ్యూనిస్టునాయకులకే ఆయన ఆశయాలు అర్థంకావడంలేదు. మూడుసాలుగు హాయలుగా చీలిపోయిన భారత కమ్యూనిస్టుపార్టీలో, ఆయన ఎవరిని సమర్థిస్తున్నట్లు? అదే అసూహ్యంగా ఉన్నది.

నక్సల్‌బరీ గెరిల్లా తుంటరులను అణచివేసి, శాంతిభద్రతలను కాపాడుతారా? బాహ్యంగా వాళ్ల చర్యలను ఖండిస్తూ, తద్వారా కేంద్రప్రభుత్వాన్ని బోరొడుతూ, అంతర్లీనంగా కొంత అరాచకత్వాన్ని చూసీచూడనట్లు ఊరుకుంటారా? చతురమతుల వ్యూహాలు నిగూఢంగా ఉంటాయి.

కేరళ పోలీసుసిబ్బంది అందరూ కమ్యూనిస్టులని ముద్ర వేయడం యథార్థాన్ని గాయపరచినట్లవుతుంది. వారిలో అత్యధిక సంఖ్యకు రాజకీయసిద్ధాంతాలతో ప్రమేయం ఉండదు. అధికారంలోఉన్న పార్టీ ఆదేశాలను పాటిస్తారు. సహజమేగదా!

కేరళ సంఘటనలవల్ల రెండు దుష్ఫలితాలు కలుగుతాయి. పోలీసులను భయం ఆవహిస్తుంది. సమాజానికి రక్షణనిచ్చి, శాంతిభద్రతలను కాపాడవలసినవారు భయకంపితులైతే, సమాజానికి నిబ్బరం ఎక్కడనుండి వస్తుంది? జనావళికి పోలీసులపట్ల విశ్వాసం సడలిపోవడం రెండవఫలితం.

ఈశాన్యదిశలో బెంగాల్ రాష్ట్రం కమ్యూనిస్టులవల్ల విపరీతంగా బాధపడింది. చుట్టూరా అమిత్రరాజ్యాల తోడ్పాటుతో నక్సల్‌బరీ అనే వ్రణం పొటమరించింది. కీలకప్రాంతం దేశభద్రతకు గుండెలమీద కుంపటివలె తయారయేది. కాని, అజయ్ ముఖర్జీగారు ముఖ్యమంత్రిగా అనుపమానమైన అసమర్థతను ప్రదర్శించి, ప్రెసిడెంటు పరిపాలన అనివార్యంచేసే పరిస్థితిని కల్పించారు.

శ్రీ నంబూద్రిపాద్‌గారు రాజ్యతంత్రంలో గడుసరి. ఆయనతో వ్యవహరించడం అంత సులభంకాదు.

అనప్పటికీ, పోలీసుస్టేషన్ల దాడి సంఘటనలను కేంద్రం అంత తేలికగా తీసుకోరాదు. కేరళకున్న సముద్రతీర ప్రాముఖ్యాన్ని గుర్తించాలి. మొత్తం దేశభద్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్ర హోమ్‌మంత్రి భవిష్యత్తులోనికి చూడగల్గాలి. రెండు సంఘటనలు ఎక్కడైనా జరగవచ్చుననుకోవడం అలసభావానికి చిహ్నం.

దేశ విద్రోహ ఉద్యమాలన్నీ మొదట చిన్నవిగా, నిరపాయంగా కన్పిస్తాయి. ఉపేక్షిస్తే చాపక్రింద నీరువలె క్రమంగా పెద్దవై, అలసభావానికి పెద్ద త్యాగం అవసరమయేస్థితి తీసుకువస్తాయి.

గెరిల్లాలు— వారితో కలిసిపోయే రౌడీమూకలు, పోలీసు స్టేషన్లపై దాడులు,— భవిష్యత్‌శక్తిని ముందుగానే అవగాహన చేసుకుని, మొగ్గలోనే తుంచివేయడం అవసరం. ప్రత్యర్థిబలాన్ని ఎన్నడూ తక్కువ అంచనా వేయరాదు.

రష్యాలో యావన్మందికీ పెన్షన్ సౌకర్యాలు

అనేక తరహాల ప్రభుత్వ సంస్థలూ, ప్రజాసంస్థలద్వారా సోవియట్ యూనియన్‌లో సామాజిక పరిపోషణ వ్యవస్థనిర్వహించబడుతూంది. పెన్షన్లు, గ్రాంట్లు, శానిటోరియాలో విశ్రాంతి గృహాలలో బసఏర్పాట్లు, అంగవైకల్యం పొందినవారికి బోర్డింగ్ గృహాలలో ఉచితపోషణ, వారికి వృత్తులు నేర్పడమూ, పనులుచూపడమూ, అటువంటివారికి ఉచితంగా కృతక అంగాలనూ, ప్రత్యేకరకం వాహనాలనూ ఇవ్వడం-ఇలాగ అనేక తరహాలుగా సంక్షేమ కార్యక్రమాలను, గృహసంబంధ కార్యక్రమాలను అవి నిర్వహిస్తున్నాయి.

ఈ సామాజిక పరిపోషణ, లేక సామాజిక భద్రతా సౌకర్యాలకోసం సోవియట్‌లో ఫ్యాక్టరీపనివారు, ఆఫీసు పనివారు, సమిష్టి రైతులూ ఏమీ చెల్లించనవసరంలేదు. వీనికోసం వేతనాలనుంచికానీ జీతాలనుంచిగాని, మరే ఇతర ఆదాయాలనుంచిగాని ఏమాత్రం విగతపట్టడం వుండదు. ముదుసలులూ, అశక్తులూ రక్షణను పూర్తిగాప్రభుత్వమే తీసుకొంది.

సోవియట్ యూనియన్‌లో సామాజిక సంక్షేమవ్యవస్థ ఏర్పాటుకులెనిన్ దే ప్రధానబాధ్యత. సంక్షేమశాఖఏర్పాటు దానిబాధ్యతలు, లక్ష్యాలు సోవియట్ ప్రభుత్వం చేసినప్రథమ చట్టాలలో నే రూపొందించబడ్డాయి. రాజ్యాంగం బలపడికొద్దీ ఈ వ్యవస్థకూడా విస్తరించి మెరుగుపరచబడింది. 1940-67మధ్య30 ఏళ్ళలోనూపెన్షన్‌రేటాయింపులు40రెట్లు పెరిగాయి. అదేకాలంలో పెన్షన్ తీసుకొంటున్నవారి సంఖ్య రెండ్రెట్లు పెరిగింది. ఈరోజ 37 మిలియన్లమంది పెన్షన్‌దార్ల విషయమై ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటూంది. మరోలా చెప్పాలంటే ప్రతిఆరెడుగురుపౌరులలోఒకరు పెన్షనుదారుడున్నాడు.

పని చేయవలసిన కాలం

మునలి తరపు పెన్షను అతడు పని చేసిన కాలాన్ని బట్టివుంటుంది. పెన్షన్ తీసుకోడానికిమగవాడు25ఏటా20ఏళ్లూ పనిచెయాలి. దేశంలోనిరుద్యోగసమస్య లేదు గనక ఈ షరతు కఠినమైనదేం కాదు. రిటైర్ అయిన వ్యక్తికి ఆరోగ్యంతో నిమిత్తం లేకుండా జీవితాంతం వృద్ధాప్యపు పెన్షను నిస్తారు.

మగవానికి 60 ఏళ్లూ, స్త్రీకి 55 ఏళ్లూ వస్తే పెన్షను తీసుకోడానికి అర్హులు. ఇంకాఐదుగురు కన్న ఎక్కువమంది పిల్లల్నికని; వారిని ఎనిమిదేళ్లు వచ్చే వరకూ పెంచిన స్త్రీలు 15 ఏళ్లు పనిచేస్తే 50 ఏళ్ల వయస్సుకే పెన్షన్ తీసుకోవచ్చు.

కలప పరిశ్రమలో పని చేసే వారిలో చాలామందినీటిరవాణా, రైలురవాణా భవన నిర్మాణ పరిశ్రమలలో పనిచేసే వారు ఆ ప్రత్యేక పని పరిస్థితులను బట్టి స్త్రీలు 50 ఏళ్లకీ, పురుషులు 55 ఏళ్లకి పెన్షన్‌కు అర్హులవుతారు. గనులు, రసాయనిక, లోహ పరిశ్రమలలో పని చేసే వారు ఇంకా తొందరగా పెన్షన్ తీసుకొంటారు. వీనిలో మగవానికి 50 ఏళ్లూ, స్త్రీకి 45 ఏళ్లూ వస్తే చాలు పెన్షన్ తీసుకోడానికి. పైగా ఈ పరిశ్రమలలో పని చేసే వారికి పెన్షను మొత్తం కూడా ఎక్కువ వుంటుంది.

1968 జనవరి 1 నుంచి అనేక ఉద్యోగాలవారికి పెన్షన్ తీసుకొనే అర్హతను కలిగించే వయః పరిమితిని అయిదేసి ఏళ్ల చొప్పున తగ్గించారు. ఉత్తర ధ్రువ ప్రాంతంలోనూ సుదూర ఉత్తర భాగాలలోనూ, అటువంటి ప్రదేశాలలోనూ వృద్ధాప్యపు పెన్షన్‌లు మగవాళ్లకి 55 ఏళ్లకూ, స్త్రీలకు 50 ఏళ్లకూ యిస్తారు. జవుళి పరిశ్రమలో ప్రధానమైనపనులూ, వృత్తులుచేసేవారికి కూడా ఇటువంటి సౌకర్యాలే వర్తిస్తాయి.

ఈ సౌకర్యాలు చూస్తే ఎక్కువ శ్రమపడవలసిన ప్రత్యేక పరిస్థితులలో పనిచేసే వారి యెడ ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ చూపుతూందో అర్థం అవుతూంది. తమ పనికాలం అంతా బహు కష్టమైన ప్రమాదంతో కూడిన పనులు చేసే వారికి మాత్రమే ఈ ప్రత్యేక సౌకర్యాలు కలిగిస్తున్నట్లు భావించరాదు. గనిపనిలో పదేళ్లు పనిచేస్తేచాలు 50వ ఏట పెన్షన్ తీసుకోవచ్చు. ఆ పనిని పడుచుతనంలో చేశాడా, రిటైర్, కాబోయే ముందు చేశాడా అనే దానితో నిమిత్తంలేదు.

విప్లవానికి పూర్వము రష్యాలో రైతులకు సామాజిక పరిరక్షణ అంటూ ఏమీలేదు. ఇటీవలి వరకూ సమష్టి క్షేత్రాలు(కొలనులివారికి అంగవికలులకూ సామాజిక సహాయంఏర్పాటు చేస్తుండేవి 1964 జూలై 15న సుప్రీం సోవియట్ సమష్టి రైతులకు పెన్షన్‌లూ గ్రాంట్లూ ఇవ్వడానికై శాసనం చేసింది. దేశంలో వ్యవసాయదారుల కేంద్రీకృత సామాజిక పరిరక్షణ నిధిని ఏర్పాటు చేశారు. ఆ నిధికి రైతులు ఏమీ ఇవ్వనక్కర్లేదు. ఈ శాసనంతో దేశ ప్రజలందరికీ పెన్షన్ సౌకర్యం అమరినట్లే.

వృద్ధాప్యపుపెన్షన్ తీసుకొన్నవారు చాలామందిపని కొనసాగిస్తూనేవుంటారు కొన్ని దేశాలలో మాదిరిగాసోవియట్ యూనియన్‌లో మునలితరపు పెన్షన్ తీసుకొన్నాక విధిగా ఉద్యోగం మానివేయవలసిరాదని శాసనం లేదు. ఇతర దేశాలలో చాలవారిలో ఉద్యోగ విరమణ పెన్షను అంటే డబ్బు ఇబ్బందులు సమాజంలో హోదాలేక పోవడము, ఒంటరితనము, చికాకులూను. సోవియట్ యూనియనులో తగు శ్రమా, సామాజిక కార్యక్రమాలు వృద్ధాప్యపు పెన్షనులు తీసుకొన్నవారు ఏదోకపని చెయ్యగల కాలాన్ని పొడిగిస్తున్నాయి.

అశక్తులు, ఆంధ వికలులు—

పనిచేయలేకుండాపోయే స్థితిని నిరోధించడానికి, అసలు లేకుండా చేయడానికి సోవియట్ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తూంది. వృత్తిపనులలో ఆరోగ్య రక్షణ స్థాయినీ, పనిలో సాంకేతిక స్థాయినీ, నిరంతరం వృద్ధి పరుస్తున్నారు. ప్రజారోగ్య సంస్థలు అనేక రోగాలను నిర్మూలించడంలోనూ, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ విజయం సాధించాయి. అయినా రోగాల మూలంగానో, ప్రమాదాల మూలంగానో పనిచేయలేని స్థితికివచ్చిన వారినింకా చూస్తున్నాము. వారు శాశ్వతాంగంగానో, శాశ్వతంగానోపని పాటలు చెయ్యలేరు. ఇటువంటి వారికి అశక్త పెన్షన్లను ప్రభుత్వం ఇస్తూంది. వారు పని చేయలేని స్థితి ప్రమాణాన్ని బట్టి ఒకటి, రెండు, మూడు తరగతులుగా వారిని విభజించారు.

సామాజిక పరిరక్షణ సంస్థల కార్యక్రమాలలో అంగవికలులకు ఉద్యోగశిక్షణా, వృత్తిశిక్షణా ప్రధాన స్థానం వహిస్తున్నాయి. శానిటోరియాలో ఉచిత వైద్య సహాయమూ, బసఏర్పాటూ మొదలయిన అనేక సౌకర్యాలువారికిస్తున్నారు. అంగవికలులు అటు నిటు వెళ్లడానికి ప్రత్యేక వాహనాలు ఇస్తున్నారు. కంట్రోళ్లున్నచేతిలోనే వుంచుకొనగల మోటార్లు, మోటార్లు అమర్చిన కుర్చీలు, చక్రాల కుర్చీలూ మొదలయినవి వారికి ఇస్తున్నారు. ప్రతిఏటా చేతికి అందుబాటులోవున్న కంట్రోళ్లతో 18000 మోటార్లు ఉచితంగా అంగవికలులకు ఇవ్వబడుతున్నాయి. యుద్ధంలో అంగవికలులైన వారికి వారి కుటుంబాలకు ఇస్తున్న సౌకర్యాలు ఫాసిస్టు జర్మనీని ఓడించిన 20వ హార్కివోత్సవంనాడు బాగా ఎక్కువ చేయబడినాయి.

అంగవికలులకూ, వృద్ధులకోసమూ ప్రభుత్వం 1500 వసతి గృహాలను నిర్వహిస్తూంది. వానిలో 2,50,000 మందికి రక్షణవుంది. గత దశాబ్ద కాలంలో విశ్రాంతి, వైద్యసదుపాయాలతో నూతన, ఆధునిక వసతిగృహాలు ఎన్నో నిర్మించబడ్డాయి.

సోవియట్‌లో అమలు జరుగుతున్న సామాజిక పరిరక్షణ వ్యవస్థసంగ్రహంగా ఇది. మునలితనంలోనూ, అశక్త స్థితిలోనూ తగుపాటి జీవనస్థాయిఉండేటట్లు ప్రభుత్వం వారికి సాయపడుతుంది.

లిదియా లకోవా

(రష్యన్ ఫెడరేషన్ మంత్రి మండలి ఉపాధ్యక్షురాలు)

ముల్కీ నిబంధనలపై వి. బి. రాజు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

శ్రీ మాధవరావు ప్రశ్నించారు.

నిబంధనలకు వ్యతిరేకంగా నియామకం జరిగినప్పుడే ఈ లోపాన్ని సరిదిద్ది ఉండవలసిందనీ, ఏదైనా నిబంధనను సడలించడానికి వీలుఉంటుందేమో ప్రభుత్వం ఆలోచిస్తుందని శ్రీ రాజు చెప్పారు.

ప్రభుత్వమే నిబంధనను ఉల్లంఘించినప్పుడు ఉద్యోగులను శిక్షించడం ఎంత వరకు సమంజసంగా ఉంటుంది. అని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రశ్నించారు.

~~మంత్రి- వారందరూ శాశ్వతాల~~ క్రమైన పద్ధతిలో నియమించబడినవారు. దీనివల్ల ఏమైనా ఇబ్బంది కలిగిఉంటే ప్రభుత్వం పరిశీలిస్తుంది. రూల్సు సడిలించడం ఎలాగన్న వ్యవహారమిది.

శ్రీ మాధవరావు; ప్రభుత్వం అలా బర్తరఫ్‌చేయడం న్యాయవిరుద్ధం. ఎందుకంటే దరఖాస్తు ఫారాలలో ఎక్కడా అటువంటి నిబంధనలు లేవు.

మంత్రి; నిబంధనలను ఉల్లంఘించి ఏమైనా చేసి ఉంటే వాటిని సవరించవలసి ఉంది.

శ్రీ సి. వి. కె. రావు: ఉభయ ప్రాంతాల మధ్య భావ సమైక్యానికి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు ముల్కీ నిబంధనలను పొడిగించడ మెందుకు

మంత్రి; పరిస్థితులన్నింటిని ఆలోచించిన తర్వాతనే ఇట్టి నిర్ణయాన్ని తైకొన్నాం తెలంగాణా ప్రాంతం ఇంకా వెనుకబడి ఉన్నదని ప్రభుత్వం భావించినది.

ముల్కీ వ్యవస్థలోనున్ని భావసమైక్యతకృషిని కలపవద్దని మంత్రి సభ్యులకు విజ్ఞప్తి చేసారు.

తెలంగాణాలో అల్పసంఖ్యాకులకు ఇచ్చిన ఉద్యోగాలను గురించిన వివరాలను తెలియజేస్తూ సెక్రటేరియట్‌లో తెలంగాణాకోటాలో 1974 ఉద్యోగాలలోనూ రెండింటిని మాత్రమే అల్పసంఖ్యాకులకు ఇచ్చినట్టు మంత్రి వెల్లడించారు. ఇతర శాఖలలో తెలంగాణా వారికి ఇవ్వవలసిన 5286 ఉద్యోగాలలో 476 ఉద్యోగాలను ఇతరప్రాంతాలకు ఇచ్చారు.

ప్రాంతీయ కార్యాలయాలలోతెలంగాణా వారికి ఇవ్వవలసిన మొత్తం 71,408 ఇద్యోగాలలోనూ 2884 ఉద్యోగాలలోను పట్టుకు ఇతర ప్రాంతాల వారికి ఇచ్చారు. 1959 నుండి ఈ పరిస్థితి కొనసాగుతున్నది. రూల్సు ప్రకారం తెలంగాణా ఉద్యోగాలలో నియమించిన ఇతరులందరూపోవలసిందే ఏమైనప్పటికీ, పెద్దగా అసౌకర్యం కలగకుండా ఈ పరిస్థితిని చక్కబరచే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అని ఆయన చెప్పారు.

శ్రీ లోకా ప్రభాకరరావు;

ఈనాడు కూడా తెలంగాణా ప్రాంతంలో తీవ్రలకు కొరత ఉన్నది. ఇటువంటి పరిస్థితిలో తెలంగాణా ప్రాంతం వారు కారన్న కారణంవల్ల వారిని తీసివేయడ మెందుకు?

ఉపాధ్యయులు ముఖ్యంగా జిల్లాపరిషత్తులు, పంచాయతి సమితుల అధీనంలోని వారనీ, జనవరిటికి ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందనీ మంత్రి చెప్పారు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి రెండు సార్లు ఐదేసి సంవత్సరాలపాటు ముల్కీ నిబంధనలను అమలు జరిపినప్పటికి పరిస్థితులు సంతృప్తి కరంగాలేవు పబ్లిక్ వర్క్సు డిపార్ట్‌మెంట్‌లో బాలా అన్యాయం జరిగింది తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు ఉన్నప్పటికీ నిబంధనలను పాటించకుండా ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు ఇచ్చారు ఇట్లా తప్పు చేసిన అధికారులపై చర్య తీసుకుంటే మంచిది.

శ్రీ పురుషోత్తం: పెద్ద మనుషుల ఒప్పందంలో ఉభయ ప్రాంతాలలో ఉద్యోగాలను జనాభా ప్రాతిపదికగా భర్తీచేయాలనే నియమం ఏమైనా ఉన్నదా?

పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం తెలంగాణా ప్రాంతాన్ని ప్రత్యేకంగా పరిగణించి, ఆ ప్రాంతంలో ఉద్యోగాలను ముల్కీలకే ఇవ్వాలని అనుకొన్నట్టు మంత్రి వివరించారు.

ఇటువంటి నిబంధనలు ఉభయ ప్రాంతాల మధ్య భావసమైక్యానికి దోహదం చేయవుగదా అని శ్రీ బుచ్చిరాయుడు (ఎస్. ఎస్. పి) అన్నారు.

చారిత్రకమైన పరిస్థితులవల్ల అట్టి ఏర్పాటు జరిగిందనీ. ఇప్పుడు దానిని త్రవ్వకుండా ఉండటం మంచిదనీ శ్రీ రాజు సలహా ఇచ్చారు.

తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్ర ప్రాంత ఉద్యోగులకు ముప్పు ఏర్పడినదనీ, కొత్తగూడెం ధర్మల్ కేంద్రం వద్ద సంఘటనలు ఇటువంటి పరిస్థితిని సూచిస్తున్నవని శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు. వారికి ఏదైనా రక్షణ కల్పించడం అవసరమని ఆయనకోరారు

పర్మిజలలో విశ్వాసం కలగడానికి ప్రభుత్వమేగాక, రాజకీయ పార్టీలు కూడా కృషి చేయాలనీ, మొత్తంమీద వారందరూ ఆంధ్రనీళ్ళంతా సుఖంగానే ఉన్నారనీ, కొత్తగూడెం సంఘటన చెదురుబాటుగా జరిగినదై ఉంటుందనీ శ్రీ రాజు అన్నారు.

ఆంధ్ర-తెలంగాణా సమస్యేమీ లేదనీ తెలంగాణా ప్రాంతం వెనుక బడినదనీ, ఆ ఫీర్లందరూ ఆంధ్ర నుండి వచ్చిన వారనీ, ఇందు వల్ల కొన్ని చిక్కులు వచ్చినవనీ శ్రీమతి ఈశ్వరీబాయ్ అన్నారు.

ముల్కీ నిబంధనలను రద్దు చేయవలసిందిగా జాతీయ సమైక్యతా మండలి సిఫార్సు చేసినదా అని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రశ్నించారు.

భద్రాచలం తాలూకాను ఖమ్మం జిల్లాకు బదిలీ చేయడంవల్ల, మునగాల తాలూకాను నల్గొండ జిల్లాకు బదిలీ చేయడం వల్ల ఈ ప్రాంతాలు ఇటు ఆంధ్రకుగాని అటు తెలంగాణాకుగాని చెందనివిగా పరిగణలోకి వచ్చినవని ఆయన అన్నారు.

ఇప్పుడు తెలంగాణాలో ఉన్నప్పటికీ భద్రాచలం మునగాల తాలూకాలను ఆంధ్రప్రాంతాలుగానే పరిగణిస్తున్నట్టు శ్రీ రాజు వివరించారు.

ముల్కీ నిబంధన అమలుజరపడం ద్వారా ఆంధ్ర సిబ్బందిని కష్టనష్టాలకు గురిచేయవలసిన అవసరం లేదంటూ ప్రాంతీయ సంఘం స్పష్టపరచిన సద్భావాన్ని శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భవిష్యత్తులో వారిని కష్టపెట్టనందు ఈనిబంధనను పాటించవచ్చునని ఆయన సూచించారు.

తెలంగాణాకుచెందనటువంటివారినందరినీ ఆంధ్రకు పంపించి, ఆఉద్యోగాలలో తెలంగాణావారికి నియమించాలన్నదే ప్రాంతీయ సంఘం తీర్మానం భావమని తాను అనుకొంటున్నట్టు మంత్రి సమాధానమిచ్చారు.

ఉపాధ్యాయులకు పి. ఎఫ్. వివరాలు తెలపాలని సూచన

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు, నవంబర్, 21

"జిల్లాపరిషత్, సమితి పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్లు సక్రమస్థితిలోనికి తీసికొని రావలసియున్నది. సంవత్సరాంతములో ఉపాధ్యాయులకు ప్రావిడెంటుఫండు నిల్వలను తెలపాలి" అని గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షునికి శ్రీ మన్నవ గిరిధరరావు, ఎం. ఎల్. సి. శ్రీ ఎల్. ముక్తేశ్వరరావు (జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు), శ్రీ పాశెం గురవారెడ్డి (జిల్లా గ్రంథాలయ కార్యదర్శి) గారలు అందజేసిన మెమొరాండంలో పేర్కొన్నారు.

మూడు సంవత్సరములపైగా పరిషత్, సమితి సర్వీసులోవున్న ఉపాధ్యాయులను విస్మరించి, సర్వీసులేని క్రొత్తవారికిగూడ ఉద్యోగమిస్తూ సెలెక్షన్ కమిటీ చేసిన నిర్ణయాన్ని సరిదిద్దవలసిందిగా వారు కోరారు.

హైకోర్టునుండి స్టే ఆర్డర్లు పొందిన ఉపాధ్యాయులను ఉద్యోగాలలో ఉంచినప్పటికీ జీతాలు ఇవ్వడంలేదనీ, వారికి జీతాలు ఇవ్వవలసిందనీ కోరారు.

వైల్డన్ విజ్ఞప్తి పత్రమును స్వీకరించి ప్రావిడెంటు ఫండు లెక్కలను సరియగుచ్ఛతిలోనికి తీసుకురావడానికి చర్యలు తైకొనగలమని అన్నారు. మాట్లాడుకొనమారు ఇలా ఉపాధ్యాయ ప్రతినిధులను కలుసుకొనడానికి అంగీకరించారు.

దుకాణాల చట్టం

అమలులో లోపాలు

ఆర్యా,

సికింద్రాబాద్ నగరంలో దుకాణములలో పనిచేయుచున్న గుమాస్తాలు రోజు 12 గంటలు పనిచేయవలసి వస్తున్నది. ఉదయం 8 గంటలనుండి రాత్రి 10 గంటలవరకు షాపులలో గుమాస్తాలు పనిచేయుచున్నారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు చీఫ్ ఇన్‌స్పెక్టర్ వారికి అనేకసార్లు ఈవిషయం సంఘము వారు తెలియచేసినారు. ఈవిషయంలో రాష్ట్రకార్మిక శాఖామంత్రిగారినికూడ కల్సుకొని విజ్ఞప్తి పత్రములను సమర్పించి వివరాలు తెలియచేసినాము. 1951వ సంవత్సరములో షాపు గుమాస్తాల చట్టము ప్రవేశపెట్టారు. పదిహేడు సంవత్సరాల కాలపరిమితిలో కనీసం 8 గంటల పని చట్ట నిబంధన అయినా సవ్యంగా అమలుచేయలేక పోతున్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ అధికారి అన చీఫ్‌ఇన్స్పెక్టర్ ఈచట్టం అమలుచేయించడంలో విఫలమైనారని చెప్పడంలో ఎలాంటి సందేహము వుండదు,

రోజుకు పన్నెండు గంటలు గుమాస్తాలు పనిచేయడంచేత ఆరోగ్యం చెడిపోతున్నది. పైగా చాలీచాలని తక్కువ జీతములవల్ల అనేక కష్టములకు గురి అవుచున్నారు.

8 గంటల పని నియమాన్ని సక్రమంగా అమలు జరుపుటకు తగుచర్యలు తీసుకోవలయునని రాష్ట్రకార్మికశాఖామంత్రికి విజ్ఞప్తి చేయుచున్నాము.

సెలవు దినమయిన ఆదివారం రోజున సికింద్రాబాద్ నగరంలోని ముఖ్యబజారులు, సుభాష్ రోడ్, మార్కెట్ వీధులు, మోండాబజార్, రాష్ట్రపతిరోడ్, అనేక దుకాణములు తెరచి వ్యాపారం సాగిస్తున్నారు. ఈ ప్రాంతం సహాయకలేబర్ ఇన్‌స్పెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకొనుటలేదు. ఈ విధముగా షాపుయజమానులు బహిరంగముగా చట్టనిబంధనలను ఉల్లంఘించుచున్నారు. ఈ విషయంలో సంఘం రాష్ట్రాన వివరాలు తెలియచేసిన పట్టికి కూడ ప్రభుత్వం ఎట్టి చర్యలైనా కైకొనకపోవడం శోచనీయం.

రాత్రి ముగింపు వేళలు కూడ సక్రమంగా పాటించటంలేదు. రాత్రి 9గంటల వరకు దుకాణములలో వ్యాపారం ముగించి వేయవలయునని చట్టము ఆదేశించుచున్నది. కాని ఈనియమాన్ని అమలు చేయడంలేదు. రాత్రి 10గంటల పిమ్మట కూడా అనేక దుకాణములు తెరచి పెట్టుచు, గుమాస్తాలతో పని చేయించుచుంటున్నారు. ఈ విధంగా రాత్రి 10 గంటలవరకు కూడా మూసివేయనటువంటి దుకాణముల పేర్లు కూడ ఇనస్పెక్టర్ కార్యాలయమునకు తెలియచేయబడినవి. కాని ఇంత వరకు అధికారులు ఎట్టిచర్యలైనా లేదు.

దుకాణములను రిజిష్టర్ చేయించు విధానమును ఈ సంవత్సరం నుండి ప్రవేశపెట

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పై ద్వంద్వ విధానం

ఉపాధ్యాయ నాయకుల విమర్శ

కడప, నవంబర్ 25

ఉపాధ్యాయుల పదవీవిరమణ వయస్సుపై సంవత్సరాలుగా పరిమితంచేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు అసంబద్ధాలతోను, పైరుధ్యాలతోను నిండియున్నవి. కడప జిల్లా ఉపాధ్యాయసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు వి. విజయగౌరవరాజు, కె. నాగమునిరెడ్డి టీచర్స్ యూనియన్ శ్రీ పి. కృష్ణమూర్తి సంయుక్తంగా విడుదలచేసిన పత్రికాప్రకటనలోనిమర్శించారు. ఈ ప్రకటనలో వారు ఇంకా ఇలా అన్నారు:-

పదవీ విరమణ సమస్యపై ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది ఉపాధ్యాయులు ఆందోళనతో ఎదురుచూచిన ప్రభుత్వ ఉత్తర్వు వెలువడింది. ఈ ఉత్తర్వు నిరాశను కలిగించడమేగాక, ప్రభుత్వం వ్రాస్వదృష్టిని స్పష్టపరచింది. హైకోర్టు తీర్పు ద్వారా యేర్పడిన కొన్ని చిక్కులను అధిగమించి, పైరుధ్యాలను, తొలగిస్తుందని ఆశించినవారికి ఆశాభంగమే మిగిలింది. పంజాబు, మధ్యప్రదేశ్ రాష్ట్రప్రభుత్వాలు యిటీవలి కాలంలో ఉపాధ్యాయుల నిరమణ వయస్సును58 సంవత్సరాలకు పెంచిన విషయాన్ని గాని, కేంద్రప్రభుత్వం యిచ్చిన సలహాలను గాని యేమాత్రం గణనలోకి తీసుకోకుండా మొండిగా వ్యవహరించింది. విద్యార్థులకు చెందవలసిన సాధించవలసిన ఈ దశలో అనుభవం వండిన ఉపాధ్యాయుల సర్వీసును ఉపయోగించుకొనకుండా త్యజించివేయడం విచారకరం.

న్యాయస్థానానికి సంబంధమైన అంశాలను మాత్రమే పరిశీలించి 30-11-67 తేదీకి తర్వాత 55 సంవత్సరాలునిండిన టీచర్ల దరఖాస్తులను హైకోర్టు తోసివేసి యుండవచ్చు. అంతమాత్రంచేతనే ప్రభుత్వం యిట్టి టీచర్ల నందరినీ విధిగా కొనసాగించుమని ఆదేశించవలసిన అవసరంలేదు. హైకోర్టు తీర్పులో లేని కారణాలను ఉపాధ్యాయులకు ప్రభుత్వం కల్పిస్తుంటే కోర్టుతీర్పు అడ్డంకిగా నిల్వనే నిల్వదు.

క్రమప్రకారం ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ప్రకారం 55 సంవత్సరాలు నిండినవారు రిటైరు అయిపోతే 56 నుండి 60 సంవత్సరాల వరకును వరకు [illegible] విస్తుంది. ఇది విపరీతమైన విచక్షణను ప్రదర్శించడం తప్ప వేరుకానేకాదు.

58 సంవత్సరాల వరకు సర్వీసు పొడిగింపు ఉత్తర్వు పొందిన వారికి, 30-11-67 తేదీ ముందు 55 సంవత్సరాలు నిండిన టీచర్లకు సర్వీసును పొడిగింపు విషయమై అధికారులు విధిగా పరిశీలించాలని ప్రభుత్వ ఉత్తర్వులో ఆదేశించినా యిది ఆచరణలో చాలా విలంబనకు దారితీసి ఉపాధ్యాయులకు వ్యయ ప్రయాసలను కల్పిస్తుంది. వీరందరూ సర్వీసు పొడిగింపుకై వారి వారిమేనేజిమెంట్ల ద్వారా జిల్లావిద్యాధికారులకు దరఖాస్తులు పంపుకోవాలి కొన్నిమేనేజిమెంట్లు ఈ దరఖాస్తులను పంపుటకు సైతం తిరస్కరిస్తాయి. ఆఫీసుల చుట్టూ చీటీలు ప్రదక్షిణలు సాగించాలి. అవసరమైన ముడుపులు కూడా చెల్లించుకోవాలి. ఈ కర్మకాండ యేమీ లేకుండా ఒక డాక్టర్ సర్టిఫికెట్ దాఖలుచేస్తే పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించి యుండాలి ఆఫీసులకూ పనివత్తిడి తగ్గియుండేది. టీచర్లకూ బాధలు తప్పియుండేవి.

హైకోర్టుద్వారా స్టేకు తర్వు పొందియుండి కంటిన్యూఅవుతున్న టీచర్లకు-(30-11-67 తర్వాత 55 సంవత్సరాలు నిండినవారూ, 58 సంవత్సరాల వరకు పొడిగింపుఉత్తర్వులుపొందిగడువు పూర్తియైనవారూ ఇందులోవున్నారు.) వారు సర్వీసులోవున్న కాలాన్ని పొడిగింపులోవున్నట్లు భావించి-ఆటోమేటుగానే తొలగించాలని ఈ ఉత్తర్వు నిర్దేశిస్తున్నది. పనిచేసిన కాలానికి వీరికి జీతమైనా చెల్లించుటకు సంతోషమే. కాని కొన్ని మేనేజిమెంట్లు హైకోర్టు స్టేలో ఉన్న టీచర్లను పైకం నిరంతరంగా తొలగించివేశాయి. ఈ కారణంవలన వీరికి కంటిన్యూగా అవుతున్నవారివలె జీతాలుకూడా రావు. నిరంతరంగా-అహర్నిశలూ పూర్తిగా హైకోర్టు ఉత్తర్వును ధిక్కరించి, టీచర్లను తొలగించిన పక్షం మేనేజిమెంట్లుచేస్తే-దాని ఫలితం టీచర్లుఅనుభవించారు. యింకకు పరిష్కార మార్గమే దీ ఈ ఉత్తర్వు సూచించలేదు.

ఎయిడెడ్ స్కూళ్ల టీచర్ల సర్వీసు పొడిగింపు సమస్య ఆ యా మేనేజిమెంట్ల దయాదాక్షిణ్యాలకు వదలడం-ఉపాధ్యాయులను మేనేజిమెంట్ల బానిసత్వానికి తలవంచడమే అవుతుంది. ప్రభుత్వానికి [illegible] ఈ అంశంపై ప్రభుత్వానికి [illegible] అపీలు చేయడం ప్రభుత్వ కర్తవ్యమని డిమాండు చేస్తున్నాం.

ప్రభుత్వం ప్రస్తుతం జారీచేసిన ఉత్తర్వు [illegible] వారికి [illegible] కూడా [illegible]

చక్కెర ఫ్యాక్టరీల కార్మికులకు 30 శాతం బోనస్

రాష్ట్ర ఐ. యన్. టి. యు.సి కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 25

రాష్ట్రంలో చక్కెర ఫ్యాక్టరీలు ఆర్జిస్తున్న అధికలాభాల దృష్ట్యా ఈ ఫ్యాక్టరీల కార్మికులకు లాభాల నుండి 30 శాతం బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ఐ. యన్. టి. యు. సి కార్యదర్శి శ్రీ చొప్పరపు సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సుబ్బారావు నేడు ఇక్కడ జారీచేసిన పత్రికా ప్రకటనలో ఆంకా ఇలా అన్నారు.

చక్కెర పరిశ్రమలోని కార్మికుల వేతనాల సవరణ కోసం రెండవ వేజ్ బోర్డు స్థాపించి ఇప్పటికి 8 సంవత్సరాలు గడచినప్పటికీ, దాని అతి గతి తెలియడం లేదు. మొదటి వేజ్‌బోర్డు నిర్ణయాలు అమలులోకి వచ్చి 8 సంవత్సరాలు దాటినది, వేతనాలు గరిష్ట పరిమితికి చేరడంతో చక్కెర మిల్లులలోని కార్మికులు తమ జీతాల చేర్పు బత్తెములు, బోనసులు ఇతర పరిస్థితులలో ఏర్పడిన స్థబ్దత వల్ల పూర్తిగా నిస్పృహ చెంది ఉన్నారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న కొద్దీ కార్మికుల స్థితి క్షీణించిపోతున్నది. ఇతర పరిశ్రమలలో ఏర్పాటయిన వేజ్‌బోర్డులు అప్పుడే రెండు, మూడుసార్లు తాత్కాలిక సవరణానికి సిఫారసులు చేసి, అమలు జరిపిస్తూ ఉంటే, ఈ పరిశ్రమలో రెండవ వేజ్ బోర్డు కన్నుతుడుపుగా మాత్రమే పరిణమించడం శోచనీయం.

కనీసం రాష్ట్రంలోని పంచదార మిల్లులు ఆర్జించే అధిక లాభాల దృష్ట్యా నైనా కార్మికులకు 30 శాతం బోనస్ అమలు జరిపే చర్యలైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలుతీసుకోవాలి. కార్మికులకు న్యాయబద్ధముగా చెల్లించవలసిన బోనసు విషయము పరిశీలించుటకు రాష్ట్ర కార్మిక మంత్రి ఒక త్రైపాక్షిక సమావేశము వెంటనే ఏర్పాటు చేయుట ఉత్తమమని భావిస్తూ రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదాయం దాచిన సినిమా తారలకు జుర్మానాలు

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి.టి.ఐ)

1964 లో 1966 లో ఆదాయం పన్ను శాఖ వారు నాలుగు సినీమా తారల నివాస గృహాలపై దాడిజరిపారని లోక్‌సభలో ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

వారి పేర్లు మాలాసిన్హా (24 ఆగస్టు 1964) వైజయంతిమాల (4 సెప్టెంబర్ 1964) రాజ్‌కపూర్ (24 ఆగస్టు 1964) వహీదా రెహమాన్ (26 ఆగస్టు 1966)

మాలాసిన్హాపద్ద 18 లక్షల నగదు, బయటపడినది, దానిపై ఆమె పన్ను చెల్లించినది. ఆమ పద్ద లభించిన 324 బంగారం సవరసులు 20 బంగారు నాణెములను స్వర్ణనియంత్రణ నియమాల ప్రకారం వేలంవేయడానికి నోటీసుఇచ్చారు. కాని ఆ బంగారం యాభమాన్య విషయంలో మాలాసిన్హా అమ్మమ్మ వివాదం లేవదీసినందున ఆ వేలం నిలిపివేయడం జరిగినది.

వైజయంతిమాల ఇంట్లో బయటపడిన 385 గ్రాముల బంగారాన్ని పూర్తిగా జప్తు చేయడానికి ఉత్తర్వు చేశారు. పైగా 500 జుర్మానాకూడా విధించారు. ఆమెవద్ద లభించిన విదేశీ కరెన్సీని భారత నాణెలరూపంలో తిరిగి ఇచ్చారు.

రాజ్‌కపూర్ కూడా తనవద్దబయటపడిన మొత్తం మేరకు ఆదాయపు లెక్కలుచూపి పన్నుచెల్లించారు. ఆయనకు 8వేల రూపాయల జుర్మానా విధించారు. ఆయనవద్దఉన్న ట్రావెలర్స్ చెక్స్ జప్తుచేశారు.

వహీదారెహమాన్ రెండు లక్షలు విలువచేసే బంగారం, ఆభరణాలను లెక్కచెప్పకుండా దాచినందున ఆమెకు కూడా పన్ను, జుర్మానా విధించారు.

నాగార్‌కోవెల నియోజక వర్గంలో కామ్‌రాజ్ పర్యటన

నాగర్‌కోవెల, నవంబర్ 25 (యు. ఎన్. ఐ)

మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ పార్లమెంటరీ నియోజక వర్గంలో నేడు పర్యటన ప్రారంభించారు.

నాగర్‌కోవెల నియోజక వర్గంనుండి లోక్‌సభకు జరగనున్న పోటీలో శ్రీ కామరాజ్‌ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించినట్టు వార్తలు వెలువడినవి.

శ్రీ కామరాజ్ ఈ ప్రాంతంలో ఆరు రోజులపాటు పర్యటిస్తారు.

వరంగల్ జిల్లానుండి రెండు గ్రామాల ఖదిలీకి ఖమ్మం పరిషత్తు విజ్ఞప్తి

ఖమ్మం, నవంబర్ 25

డోర్నకల్లు, అమ్మపాలెం గ్రామాలను వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లాకు బదిలీ చేయాలని ఖమ్మం జిల్లా పరిషత్తు విజ్ఞప్తి చేసినది.

కరువు పరిస్థితులను ఎదుర్కొనడానికి అదనపు నిధులు మంజూరు [illegible] గత శనివారంనాటి సమావేశంలో తీర్మానించింది.

హైదరాబాద్ నుండి పాకిస్తాన్‌కు వార్తలు పంపే రహస్య రేడియో

అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ : ఆచూకీ తీయడానికై యత్నిస్తామని మంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25.

రహస్యంగానడపబడుతున్న ట్రాన్స్‌మిటర్లు హైదరాబాద్ నుండిపాకిస్తాన్‌కు వార్తలు ప్రసారంచేస్తున్నాయని రాష్ట్ర శాసనసభలో పలువురు సభ్యులు నేడు ఫిర్యాదు చేయగా, అట్టివేమైనా ఉంటే వాటి ఆచూకీ తీసి స్వాధీన పరుచుకొనేందుకై గట్టిగా యత్నించగలమని రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు హామీ ఇచ్చారు.

శ్రీమతి ఈశ్వరీబాయి ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున సమాధానమిస్తూ హైదరాబాద్‌కు 1400 మైళ్ల దూరాన ఉన్న దూర్పు లేక పశ్చిమ పాకిస్తాన్‌కు వార్తలు ప్రసారంచేయడానికి అత్యంత శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ అవసరం కాగలదనీ, అట్టి ట్రాన్స్‌మిటర్ నవ్వంగా పనిచేయాలంటే దానిని రహస్యంగా నడపడం సాధ్యంకాదనీ, పోలీసుశాఖ నుండి అందిన ప్రాథమిక నివేదికలు తెలుపుతున్నాయని శ్రీరాజు అన్నారు

గత మే నెలలో నగరంలో సంభవించిన మత కలహాల సందర్భంలో కొందరు వ్యక్తుల అరెస్టుకు సంబంధించిన వార్తలను పాకిస్తాన్ రేడియో కొన్ని గంటలలోగానే ప్రసారం చేసిందన్న హామీని మంత్రి వ్యతిరేకించారు.

అసలా సంఘటనలుమే31న జరగగా పాకిస్తాన్ రేడియో వాటిని గురించి జూన్ 3వ తేదీన అంటే ఆరోపణాడి ప్రసారం చేసిన తరువాత ఎంతో కాలానికి ప్రసారం చేసినదని మానిటరింగ్ కేంద్రాలద్వారా తెలిసినట్టు మంత్రి వివరించారు.

పలువురు ప్రతిపక్ష సభ్యులు, ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ పాకిస్తాన్ రేడియో ఈ వార్తలను కొన్ని గంటలలోగా నే ప్రసారం చేసినట్టు తమకు తెలిసిందనీ, తరువాత అదేవార్తనురోజులతరబడివారు ప్రసారంచేసి ఉండవచ్చుననీ, దీనివల్ల మన గూఢచారిబలగం ఎంత అధ్వాన్న స్థితిలో ఉన్నదో తేలుతున్నదనీ అన్నారు.

ఆ వార్తలు తొలిసారిగా, జూన్ 3వ తేదీనే ప్రసారమైనట్టు మానిటరింగ్ కేంద్రం నుండి తమకు సమాచారం అందినట్టు మంత్రి పునరుద్ఘాటించారు.

ప్రభుత్వ ప్రతి కార్యాలయంలోను, పాకిస్తానీ గూఢచారులున్నారనీ, జనసంబంధశాఖలోవారు పెద్ద సంఖ్యలో ఉన్నారనీ అత్యున్నతాధికారి ఒకరు తనతో అన్నట్టు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మాలె వెంకటనారాయణ అన్నారు.

విదేశాలకు ఐ. ఎ. ఎస్. ఉద్యోగుల డెప్యుటేషన్

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు ప్రశ్నకుసమాధానమిస్తూ 1967-68లో ఆరుగురు ఐ.ఎ.ఎస్. అధికారులను విదేశాలకు పంపారని శ్రీ వి.వి.రాజు తెలిపారు. రాష్ట్రంలో బాల్‌జీరింగ్ పరిశ్రమ స్థాపనగురించి సహాయంచేసేసంస్థలతో కొన్నిసమస్యల పరిష్కారానికై ఒక అధికారిని జపాన్‌కు పంపారు. మిగిలిన ఐదుగురు అధికారులను శిక్షణ, అధ్యయన యాత్రలు, ఉన్నత స్థాయి కోర్సులకై విదేశీ ప్రభుత్వాలు, సంస్థల ఉపకార వేతనాలపై పంపించారు.

దానికై ఖర్చుచేసిన మారకద్రవ్యం మొత్తం 54 పౌండ్లు మాత్రమే.

గుంటూరులో రెండవ అగ్నిమాపక కేంద్రం

గుంటూరులోరెండవ ఫైర్ స్టేషన్‌ను నెలకొల్పే ప్రతిపాదనేదీ ప్రస్తుతానికి లేదనీ, ఆ కేంద్రం నిమిత్తం పురపాలక సంఘం స్థలం ఉచితంగా ఇవ్వవలసిలేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగామంత్రిఅన్నారు కేంద్ర ప్రభుత్వంనుండి లభించిన రెండు ఫైరింజన్లు ప్రస్తుతం గుంటూరులోనే ఉన్నాయని ఆయన అన్నారు.

18 చిత్రాలకు రాష్ట్రప్రభుత్వం సబ్సిడీ

ఒక్కమగాళ్లచిత్రం, ఒక కన్నడ చిత్రంతోసహా రాష్ట్రంలో 18 చలన చిత్రాలు తయారైనవి. ఒక్కొక్కదానికి 50 వేల రూపాయిల వంతున రాష్ట్రప్రభుత్వం సబ్సిడీ ఇచ్చినదని శ్రీ జి. వెంకటరెడ్డి ప్రశ్నకు జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వివరించారు.

చలనచిత్రాలకు సబ్సిడీ లేక గ్రాంటు మంజూరు చేయడంలో అనుసరించే నిబంధనలను ఆయన సభకు నివేదించారు

ఖాదీబోర్డుకు పత్తి కొనుగోలు ఏజెంట్

శ్రీ ఆర్. మహానంద ప్రశ్నకు సమాధానమిస్తూ, కమిషన్ పద్ధతిపై పత్తి కొనుగోలుచేసి సరఫరా చేసే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఆదోనికి చెందిన శ్రీ పి.వి.సి. వీరారెడ్డి అనే పత్తివర్తకుడిని ఏజెంటుగా 1968 మే 25న నియమించినదనీ, 1965డిసెంబర్ 27నాటికి మొత్తం 4,85,000 రూపాయలను బోర్డు ఆయనకు అడ్వాన్సుగా ఇచ్చినదనీ ఆ యన పూర్తిగా లెక్కచెప్పనందున కమిషన్ చర్చించలేదనీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బి.వి.గురుమూర్తి వివరించారు.

మంత్రి ఇంకా యిలా వివరించారు. శ్రీ వీరారెడ్డి 3,11,000 రూపాయల పత్తి సరఫరా చేశారు.

పత్తి గింజల ఖరీదు తీసివేస్తేమొత్తం సరఫరాల విలువ 2,21,000 రూపాయలు మిగిలిన 2,64,000 రూపాయల మొత్తానికి ఆయన లెక్కచెప్పవలసి ఉన్నది. అంతే కాక సరఫరా చేసిన పత్తిలో కొంతభాగం నాసిరకమైనందున, తూకంలో తరుగు వచ్చినందున 75వేలరూపాయల నష్టపరిహారానికై బోర్డు అవర్తకుడికి నోటీసు ఇచ్చినది.

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళం

ప్రభుత్వ పెట్టుపడిఉన్న గతజనరల్ ఎన్నికలలో రాజకీయపార్టీలకు విరాళాలు ఇచ్చిన 10కంపెనీల పేర్లను వివరాలను మంత్రి సభకు నివేదించారు.

ఆప్రకటనలో తిరుప వివరాలు న్నాయి; ఆ కంపెనీలు మొత్తం 25.52,500రూపాయలుపార్టీలకువిరాళంగాఇచ్చాయి. అందులో15,74,000 కాంగ్రెస్‌కు 9,78,500 రూపాయలు స్వతంత్రపార్టీకి లభించాయి. కంపెనీల పేర్లు:- టాటా హైడ్రోఎలక్ట్రిక్ పవర్ సప్లై కంపెనీ (బొంబాయి), టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ, టాటా కెమికల్స్‌కంపెనీ, (బొంబాయి) సిర్పూర్ పేపర్ మిల్స్ (హైదరాబాద్). హిందుస్తాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (కలకత్తా), ది ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ కంపెనీ ఆఫ్ ఇండియా, నేషనల్ ఎకో రేడియో అండ్ ఇంజనీరింగ్ కంపెనీ (బొంబాయి); ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ (బొంబాయి) టెలిఫోనిక్స్ అండ్ సింథెటిక్ ప్రొడక్ట్స్ (హైదరాబాద్)

కాకినాడ మున్సిపాల్టీ అవక తవకలు

కాకినాడ పురపాలక సంఘంలో అవకతవకలు, మున్సిపల్ నిధుల నష్టం గురించి ప్రభుత్వానికి తెలుసుననీ, ఈ వ్యవహారం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ, మున్సిపాల్టీకి నష్టం కలిగించినందుకు బాధ్యులైన వారిపై చర్యగై కొనగలమనీ శ్రీ సి.వి.కె. రావు ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ చెంచు రామానాయుడు వివరించారు.

హైదరాబాద్ ప్రభుత్వ హయామునాటి ఫారాలు

శ్రీ టి.సి. రాజన్ ప్రశ్నకు సమాధానమిస్తూ, హైదరాబాద్‌లోని సెంట్రల్ ప్రెస్ ప్రచురణ విభాగంలో 1958-59 సంవత్సర కాలానికి స్టారులు సరిచూడగా 9835 రూపాయలమేరకు తరుగు వచ్చినదనీ, దానికి సిబ్బంది నిర్లక్ష్యం, మోసం కారణాలు కావనీ మంత్రి వివరించారు. పూర్వపు హైదరాబాద్‌సంస్థానప్రభుత్వంహయాము నాటివి ఇప్పుడు పనికిరాకుండా పోయినవి ఫారాలు, రిజిస్టర్లు మొత్తం 1,68,983 రూపాయల విలువకలవి పడిఉన్నాయనీ, వీటిని ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మైసూరు పంచుకోవలసి ఉన్నదనీ, ఈ విషయంపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ ఇంకా తుది నిర్ణయం జరగలేదనీ పరిశ్రమలమంత్రి అన్నారు.

అమ్మకంపన్నువాటాకై కార్పొరేషన్ అభ్యర్థన

అల్కాయ్ పన్నువల్ల వచ్చే రాబడి పోయినందున జంటనగరాలలో వసూలుచేసే అమ్మకం పన్నులలో 10శాతం వాటాకై ప్రభుత్వాన్ని నగర మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థించినదనిమున్సిపల్ పాలనా శాఖ మంత్రి ఒకప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, వివిధ మున్సిపాల్టీలలోను నగర కార్పొరేషన్ అధీన ప్రాంతంలోను ధర్మసంస్థల భవనాలను ఆస్తిపన్నునుండి మినహాయించడం జరిగినదనీ స్కూళ్ళ భవనాలకుకూడాఈమినహాయింపు వర్తిస్తుందని మంత్రి వివరించారు.

కేరళలో మూడవ కమ్యూనిస్ట్‌పార్టీ అవతరణ

పోలీసు స్టేషన్లపై దాడులను ఖండిస్తూతీర్మానం

త్రివేంద్రం, నవంబర్ 25 యు.ఎన్.ఐ

కేరళలో మూడవ కమ్యూనిస్ట్ పార్టీని ఏర్పాటుచేసినట్టు నిన్న కోరాపురువద్ద ప్రారంభమైన సమావేశాలలో నక్సల్ బారీ వాదులు ప్రకటించారు.

ఎర్నాకులంజిల్లాకు చెందిన గ్రామంలోనిన్న నేరక్సల్ బారి వాదుల రాష్ట్రసభలు ప్రారంభమైనాయి.

అఖిలభారతస్థాయినాయకులేకాదూ ఆ సభలకుహాజరుకాలేదు. కేరళలోనక్సల్ బారి వాదులుగా పెరుపొందిన కోసలరామ్‌దాసు, కున్నిక్కల్ నారాయణన్‌వంటి వారుకూడా ఆసభలకుహాజరు కాలేదు.

ఇటీవల మార్క్సిస్ట్‌పార్టీనుండి బహిష్కరింపబడిన శ్రీ ఇ.పి.ఆర్. గోపాలన్ శ్రీయుతులు అంబడి శంకరన్ కుట్టి ప్రభృతులు ఆ సభలకు హాజరవుతున్నారు.

కేరళలో పోలీసుస్టేషన్లమీదదాడులు జరపడాన్ని ఖండిస్తూ ఆసమావేశం ఒక తీర్మానం ఆమోదించినది ఆదుస్సాహస పదర్శనల వెనుక అమెరికన్ గూఢచారి సంస్థ ప్రచ్ఛన్నహస్తం ఉన్నదని కూడా ఆతీర్మానంలో ఆరోపించారు.

అసెంబ్లీ సభ్యత్వానికి కోసలరామ్‌దాస్ రాజీనామా

త్రివేంద్రం. నవంబర్ 25 (పి. టి. ఐ)

కేరళఅసెంబ్లీసభ్యత్వానికిమార్క్సిస్టు తీవ్రవాది శ్రీ కె.పి. కోసలరామ్‌దాస్ రాజీనామా చేశారు.

అసెంబ్లీ స్పీకర్‌కుఆయన తమరాజీనామా పత్రం పంపారు. శ్రీపటి నుండి తమ రాజీనామా అమలులోకి వచ్చినట్టు పరిగణించాలని శ్రీ కోసలరామ్‌దాస్ కోరారు.

చెరకుధర సమస్యపై పార్లమెంట్ సభ్యులకు మిల్లుల సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25

చెక్కరధర టన్నుకు 80రూపాయల వంతున మాత్రమే చెల్లించాలన్న పూర్వ నిర్ణయాన్ని మరొక సారి సృష్టం చేస్తూ దక్షిణాది చక్కెర మిల్లుల సంఘంవారు పార్లమెంట్ సభ్యులకు మెమొరాండం సమర్పించారు.

ఈ సీజనులో చక్కెర ధర క్వింటాలు రెండు వందల రూపాయలు మించితే తమకు అదనంగా బస్తాకు లభించే పదిరూపాయిలలో టన్నుకురూపాయిన్నర వంతున చెల్లించడానికి మిల్లుల సంఘం సంసిద్ధత తెలియ చేసినది.

నూరూ రూపాయల ధర నిర్ణయించినప్రభుత్వ వైఖరిని సంఘం విమర్శించినది.

నాలుగవ ప్రణాళికాంతానికి పోచంపాడు ప్రాజెక్టునిర్మాణం

కరీంనగర్, నవంబర్ 25 (పస్.ఎ.ఎస్)

నాలుగవ ప్రణాళిక ముగింపులోగా పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందనీ ఈ ప్రాజెక్టు మూలంగా 6 లక్షల 70 వేల ఎకరాల భూమి సేద్యానికి నీరు లభిస్తుందని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ కిలం సిద్దారెడ్డి చెప్పారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పని త్వరితగతిన సాగుతున్నదనీ, మరో రెండేళ్లలో 40 వేల ఎకరాల భూమి సేద్యానికి నీరు లభించగలదని ఆయన అన్నారు.

కరీంనగర్‌జిల్లా పెద్దపల్లి తాలూకా గంగారం గ్రామం సమీపంలో హానేన్ మియాంవాగుపై ఆనకట్ట నిర్మాణానికి శంకుస్థాపనచేస్తూ శ్రీ సిద్దారెడ్డి పై విధంగా చెప్పారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీ మా కొండయ్య అధ్యక్షత వహించారు.

యు. పి. గవర్నర్ సలహా సంఘం నుండి ఖడోరియా నిష్క్రమణ

లక్నో, నవంబర్ 25 (యు.ఎన్.ఐ)

ఉత్తరప్రదేశ్ గవర్నర్‌కు సలహాలు ఇచ్చే నిమిత్తం ఏర్పాటైన సంఘం నుండి ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ అరుణ్ సింగ్ ఖడోరియా రాజీనామా చేసారు.

పోలీస్ అత్యాచారాలనూ వత్తిళ్లనూ, మనభంగాలనూ అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైనదనీ అందువల్ల ఇక ఆ సంఘ సభ్యుడుగా ఉండడం తమకు ఇష్టంలేదనీ శ్రీ ఖడోరియా తమ రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.

గవర్నర్ శ్రీ బెజవాడ గోపాల రెడ్డికి రెండు రోజులక్రితం ఆయన తమ రాజీనామా పత్రం పంపారు

నిజాం చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్‌గా బి. యన్. జయసింహ

హైదరాబాద్, నవంబర్ 25

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ బి. ఎన్. జయసింహను నిజామ్ చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కార్యదర్శి శ్రీ డి శంకరగురుస్వామిని నిజామాబాద్‌జిల్లా కలెక్టర్‌గా నియమించారు

బాగా నిశ్చయంగా కనబడేందుకు మంచి ప్రకాశము

bajaj Softlite

bajaj lamp

బజాజ్ ల్యాంప్‌లు-భారతదేశమందు దివ్యమైన పరిస్థితులలో తయారుచేయబడి ప్రపంచములో అత్యుత్తమమైనవి

బజాజ్ ల్యాంప్‌లు కొయిల్‌కోయిల్ ఫ్రేమెంట్లు కలిగి ఈ సమకూయు ములు ఇస్తాయి
□ తక్కువ పవర్‌తో ఎక్కువ ప్రకాశము
□ దాదాపుగా నలిచేయవు

బజాజ్ సాఫ్ట్‌లైట్ ల్యాంప్‌లు -
□ తగేలు మనకంటా ప్రకాశమునిస్తాయి
□ అంతటా సమానంగా ప్రకాశము నిస్తాయి
□ మీ కంటి రక్షణని కాపాడతాయి

బజాజ్ ఫ్లోరెసెంట్ ల్యాంప్‌లు మరియు ఫిట్టింగ్‌లు ప్రకాశమును గురించి మీ అన్ని సమస్యలను తీర్చును

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
45 47 పీర్ కానమన్ రోడ్ బొంబాయి 1.
ఇండియా అంతటా బ్రాంచిలు కలవు heros BE 34 B TEL

ఈయన ఒక్కరే మా కాతాదారుడు

శేసరిమల్‌గారు అలాగే అనుకొంటారు
మేము కోరుకొనేది అదే! ఆయన ఎగుమతి వ్యాపారపు సమస్యలన్నిటినీ మన్నల్నే పరిష్కరించమంటారు ఎందుకు చేయమూ? సంతోషముగా చేస్తాము విదేశీ కొనుగోలుదారులను గురించిన విదేశీమార్కెట్లను గురించిన అంతరంగిక సమాచారమును ఆయనకు మేము యిస్తాము మా విదేశీ బ్రాంచీల మరియు కరెస్పాండెంట్ల సేవాసహాయ లాభమును ఆయనకు అందచేస్తాము సరకుల ఎగుమతికి ముందూ వెనుకా తక్కువ రేటు వడ్డీమీద అప్పులయినా మేము ఇంకా అన్ని విషయములలో మాకు వీలైనంత సహాయము చేస్తాము కనుక శేసరిమల్‌గారు ఆయన ఒక్కరే మా కాతాదారుడనని అనుకొనుటలో ఆశ్చర్యమేముంది? మా లక్షలాదిమంది కాతాదారులూ యిలాగే అనుకొంటారు (బాగుందా? మీరూ మా కాతాదారులయి చూడండి)

తిరిగివచ్చుటకు అవకుపాత్ర
ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితము 1908) రెజిస్టర్ ఆఫీస్ మాంట్రియ్ బరోడా
భారతదేశములో మరియు విదేశములో 300 పైగా బ్రాంచీలు కలవు
షష్టిపూర్తి సంవత్సరము - 1908 - 1968

NIT BOB 15 8 col

జంటనగరాలలో రెండు సంచార గ్రంథాలయాలఏర్పాటు

జాతీయ వారోత్సవాలలో ప్రసంగిస్తూ డైరెక్టర్ రాఘవరెడ్డి వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 25

జంట నగరాలలో రెండు సంచార గ్రంథాలయాలను ప్రారంభిస్తున్నామని త్వరలో హైదరాబాద్‌లోనూ రెండవది సికింద్రాబాద్‌లోనూ పని చేస్తాయని పౌర గ్రంథాలయాల శాఖ డైరెక్టర్ శ్రీ జె. రాఘవరెడ్డి ప్రకటించారు.

జంట నగరాలలో వైద్యులలో నిఖదీలు, పాఠశాలలలోని విద్యార్థులు, ఆస్పత్రులలో రోగులు, కార్మికసంక్షేమ కేంద్రాలలోని కార్మికులు ఈ సంచార గ్రంథాలయాల వల్ల లాభపడవచ్చునని శ్రీ రాఘవరెడ్డి అన్నారు.

అమీర్‌పేటలో హైదరాబాద్ లోకల్ లైబ్రరీ అథారిటీ వారి శాఖా గ్రంథాలయం ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ రాఘవరెడ్డి పై విధంగా చెప్పారు. రాష్ట్ర సచివాలయ శాఖా మంత్రి శ్రీ కె. సి. గురుమూర్తి ఈ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేసారు. ప్రారంభోత్సవ సభకు శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. సాహిత్య అకాడెమీ సభ్యుడు, సుప్రసిద్ధ కవి మరుపూరి కోదండ రామరెడ్డి శ్రీ సి. వి. ఆర్. రెడ్డి ఈ సభలో ప్రసంగించారు.

జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ యస్. పాండురంగారెడ్డి వందన సమర్పణ చేసారు.

బోయిగూడ

హైదరాబాద్ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ బోయిగూడా శాఖా గ్రంథాలయంలో జాతీయగ్రంథాలయోత్సవం పురస్కరించుగా సభ జరిగినది. నిజామ్ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం గ్రంథాలయాల ప్రయోజనాలను గురించి వివరించారు.

కరీంనగర్

కరీంనగర్‌లో ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు కరీంనగర్‌లో సారస్వత జ్యోతి మిత్రమండలి, జిల్లా గ్రంథాలయ సంఘం, జిల్లా రచయితల సమితి, సారస్వతజ్యోతి సంచార గ్రంథాలయముల సంయుక్త ఆధ్వర్యమున జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ఘనముగ జరిగినవి.

14 వ తేదీన జిల్లాపరిషత్ సమితి [illegible] విద్యావేత్తలు శ్రీ గార్లపాటి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన జాతీయ గ్రంథాలయ దినోత్సవములకు జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ శ్రీ డి. హనుమంతరావు ప్రారంభోత్సవము జరిపిరి. సమాచార కర్తయగు జిల్లా గ్రంథాలయ సంఘ అధ్యక్షులు శ్రీ బి. వెంకటరామారావు. జాతీయ గ్రంథాలయ వారోత్సవ లక్ష్యములను గూర్చి వివరించిరి. స్థానిక ప్రముఖ అడ్వకేటు శ్రీ వై. లక్ష్మీకాంతరావు, శ్రీ యస్. రాజశేఖరశర్మ, శ్రీ డి. హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ యస్. ప్రభాకర్ సెహగల్ జీవితమును గూర్చి చెప్పిరి. శ్రీ జె. తిరుపతిరెడ్డి తమ అధ్యక్షోపన్యాసములో గ్రంథాలయములు విజ్ఞాన కేంద్రములనియు ప్రతివొక్కరు గ్రంథాలయములో సంబంధము పెట్టుకొని గ్రంథపఠనముచేసి విజ్ఞానమును పెంపొందించుకోవాలని అన్నారు.

15 వ తేదీ నుండి 20 వరకు కరీంనగరం గంజ్ ప్రభుత్వోన్నతపాఠశాల సి. యస్.-ఇ. హైస్కూల్, జేసీస్ ట్రైనింగ్ స్కూలు, బహుళార్థసాధకోన్నత పాఠశాల, నవారానే మొహల్లా ప్రాథమిక పాఠశాల మున్నగు విద్యాసంస్థలు జరిపిన సభల్లో శ్రీ బి. వెంకటరామారావు ఉపన్యసించిరి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాధాకృష్ణయ్య, శ్రీ ఏసురత్నం, శ్రీమతి ప్రభావతిదేవి, శ్రీ హబీబ్ తదితరులు కూడా గ్రంథాలయములఆవశ్యకతను గూర్చి వివరించారు.

20 వ తేదిన జిల్లా కేంద్ర గ్రంథాలయములో గవర్నమెంటు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. ఆర్. నరసయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభను శ్రీ ఆకెళ్ళ గోపాలకృష్ణమూర్తి ప్రారంభించిరి. శ్రీ రాజశేఖరశర్మ, శ్రీ బి. వెంకటరామారావు ప్రభృతులు గ్రంథాలయ ఉద్యమమును గూర్చి వర్ణించిరి.

ఈ సందర్భమున నిర్వహింపబడిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో నెగ్గిన వారికి శ్రీ జి. ఆర్. నర్సయ్య బహుమతుల ప్రదానంగావించిరి..

నర్సంపేట

నర్సంపేటలో ఈ నెల 14 వ తేదీ నుండి 20 వ తేదీవరకు జాతీయగ్రంథాలయ సప్తాహము జరుపబడినది. ఈసందర్భంలో జరిగిన సభలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి స్థానిక లైబ్రరియన్, శ్రీ వరదయ్య వివరించారు. ఈ సప్తాహము సందర్భంగా గ్రంథాలయ పఠన పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

రాయపర్తి

జాతీయ గ్రంథాలయ సప్తాహము సందర్భంలో ఈ నెల 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు, రాయపర్తిలో శాఖా గ్రంథాలయావరణములో నిత్య మొక ప్రత్యేక కార్యక్రమము చొప్పున జరుపబడినది. సప్తాహము సందర్భములో విద్యార్థుల వ్యాసరచన పోటీలు, సంగీత పోటీలు, ఆటల పోటీలు జరిగినవి. గ్రంథాలయ ప్రాంగణములో పుస్తక ప్రదర్శనము నిర్వహించారు. తుది రోజు సమావేశమునకు గ్రామ సర్పంచ్ శ్రీ లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ అకుల నర్సయ్య బహుమతి ప్రదానం చేసారు. గ్రామంలోని పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ ప్రాశస్త్యమును గూర్చి ఉపన్యసించిరి.

జోగిపేట

జోగిపేటలో జాతీయ-గ్రంథాలయ వారోత్సవము ఘనముగా జరుపబడినది ఈ సందర్భంలో ఏర్పాటయినబహిరంగ సభకు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నాన్‌దేడ్‌కర్ అధ్యక్షత వహించారు. శ్రీ నాందేడ్‌కర్ ఈసభలో ప్రసంగిస్తూ విద్యార్థులకు తరుచుగ పుస్తకాలను అందచేయాలన్నారు. పేద విద్యార్థులకు సబ్సిడీ పద్ధతిపై పుస్తకములు అందచేయాలని కూడా ఆయన సూచించారు. శ్రీ రంగారావు ఈ సభలో మాట్లాడుతూ కేవలము పుస్తకములు చదివిన లాభముండదని, కాని చదివినదానిని ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించాలనివిద్యార్థులనుకోరారు. జోగిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. యస్. రామకృష్ణ గ్రంథపఠన ప్రాముఖ్యమును గూర్చి వివరించారు. తరువాత వాడు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నందికంది

నందికందిలోని శ్రీ నందీశ్వర [illegible] థ లయిములో [illegible] గ్రంథాలయాలు పూరించగలవు. అంతే కాక, అన్ని వృత్తుల ప్రజలకు వారికి కావలసిన సమాచారం అందించటానికి గ్రంథాలయం ఎప్పుడూ సిద్ధంగా వుంటుంది.

రైతుకు పండించే పద్ధతులు, మెకానిక్‌కు పరికరాల పరిజ్ఞానము, పరిశోధకునికి అవసరమైన విజ్ఞాన సామగ్రిని గ్రంథాలయం సరఫరా చేస్తుంది. పైపెచ్చు రోజువారీ ప్రపంచంలో జరిగే సంఘటనలు తెలుసుకోవటానికి గ్రంథాలయాలలో దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలుఇత్యాదిలభ్యమవుతాయి. ఎవడికి తెలిసిన భాషలో వాడు తన జ్ఞానాన్ని వృద్ధి చేసుకోటానికి వీలుంది.

ఈ రీత్యా కడప కేంద్ర గ్రంథాలయం ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నది. ఇచ్చట అపూర్వమైన రెఫరెన్సు గ్రంథాలు, మంత్రశాస్త్ర తంత్రశాస్త్ర గ్రంథాలూ వున్నాయి. వీటిని అందరూ వినియోగించుకొనవచ్చును. ప్రభుత్వం కూడా గ్రంథాలయాల ప్రాముఖ్యతను గుర్తించి ఊరుఊరునా వాడ వాడనా గ్రంథాలయాలను నెలకొల్పుతున్నది. అని చెపుతూ శ్రీ నారాయణాచార్య తన ప్రసంగాన్ని ముగించారు.

తర్వాత లోకల్ లైబ్రరి అథారిటి అధ్యక్షులు శ్రీ రంగనాథం మాట్లాడుతూ, కడప జిల్లాలో లోకల్ లైబ్రరి అథారిటీ క్రింద 27 గ్రంథాలయాలు 50 పుస్తక బట్వాడా కేంద్రాలు పని చేస్తున్నాయనీ, కడప పట్టణంలో ఉన్న హైస్కూలు, కాలేజీ విద్యార్థుల నిమిత్తం ఒక రెఫర్న్సుబుక్స్ లైబ్రరిని స్థాపించామనీ, పట్టణంలోని స్త్రీలకు తండ్లవద్దనే ఉచిత పుస్తక బట్వాడా పద్ధతినిఅమల్లో పెట్టినామనీ అన్నారు. కానీ లోకల్ లైబ్రరీ అథారిటీలకు ప్రభుత్వం ఇతోధికంగా నిధులను విడుదల చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ముగించారు.

తర్వాత కడప జిల్లా లోకల్ లైబ్రరి అథారిటీ కార్యదర్శి శ్రీ జి. వెంకట సుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

కర్నూలు

కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయము అవరణలో జాతీయగ్రంథాలయ వారోత్సవము ఈ నెల 14 వతేదీ నుండి 20 వ తేదీ వరకు వైభవముగా నిర్వహింపబడినది. జనసామాన్యములో పఠనాభిలాషను పెంపొందించుటకు, నిరక్షరాస్యతను నిర్మూలించుటకు ఈ వారోత్సవములు నిర్దేశింపబడినవి.

మత్స్య సమాచారవిభాగము వారిచే నవంబరు 14వతేది" గ్రంథాలయాలపై చలనచిత్రములు ప్రదర్శింపబడినవి. ఫీల్డుపబ్లిసిటి అధికారు శ్రీ నల్లూరుల సుబ్బారావు ఈ సందర్భంలో జరిగిన సభలో పాల్గొంటూ ప్రజోపయోగము నిమిత్తము నిర్వహింపబడు సార్వజనిక గ్రంథాలయాలను సద్వినియోగపరుచుకొనవలెనని తెలియజేశారు.

నవంబరు 15 వ తేదీ కర్నూలు పురపాలక సంఘ చైర్మన్ శ్రీ కె. నాగిరెడ్డి "పుస్తక ప్రదర్శన"కు ప్రారంభోత్సవము చేసారు.

నవంబరు 16 వ తేది ఉన్నత పాఠశాల విద్యార్థులకు "గ్రంథాలయములోని పుస్తకముల ప్రాముఖ్యత" అను విషయముపై వక్తృత్వపు పోటీలు నిర్వహింప బడ్డాయి.

17వ తేది ఉదయము నిరక్షరాస్యత నిర్మూలన గ్రంథాలయాల పాత్ర" అను విషయముపై వ్యాసపఠనము జరుపబడినది. శ్రీ యస్. శంకరయ్య అధ్యక్షతవహించారు. సాయంకాలము "శ్రావణభాద్రపదాలు"ఆశాకిరణాలు" ఆవదమ్రొక్కులు" ఏకాంత నాటికలు, బాలలచే నృత్యములు మొదలగు సాంస్కృతిక కార్యక్రమములు జరుపబడినవి.

18వతేది సాయంకాలము కర్నూలు జిల్లా విద్యాధికారి శ్రీ రామారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ బి. సుబ్బారెడ్డి, ఉస్మానియాకళాశాల ప్రొఫెసరు శ్రీ వెంకటసుబ్బయ్య శ్రీ యస్. శంకరయ్య, శ్రీమతిసత్యవతి గోపాలకృష్ణ గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు గ్రంథాలయాలను వినియోగించుకొనవలెనని తెలియజేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాభివృద్ధికై అనేక సూచనలు చేశారు.

పిదప కర్నూలు పట్టణ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కె. నాగిరెడ్డిసే పోటీలలో గెలిచిన వారికి బహుమతి ప్రదానము గావింప బడినది. ఈ వారోత్సవాల నిర్వహణలో తోడ్పడిన వారందరికీ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ వి. లక్ష్మీరెడ్డి ధన్యవాదములు తెలియ జేశారు.

పిడుగురాళ్ల

జాతీయగ్రంథాలయ వారోత్సవాల సందర్భమున యీ నెల 20 వ తేదీన ఉదయం పిడుగురాళ్ల శాఖా గ్రంథాలయములో పంచాయతీ సర్పంచ్ శ్రీ దాచిసేడినత్యనారాయణ గ్రంథాలయ పతాకాన్ని ఆవిష్కరించారు. బిడిఓ శ్రీ యస్. సి. హెచ్. వుంకన్నపుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. సాయంత్రం జరిగిన సభ సమితి అధ్యక్షులు శ్రీ నంచేల ఆంజనేయులురెడ్డి అధ్యక్షతవహిస్తూ గ్రంథాలయమునకు శాశ్వత భవన నిర్మాణమునకు స్థలం కొన వలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

క్రాంతి లైబ్రేరియన్ శ్రీ యం. మధుసూదనరావు గ్రంథాలయ నివేదికను సమర్పించిరి. శ్రీయుతులు జి. సూర్యనారాయణ అందె లక్ష్మీకాంతం వడ్లపల్లి చిన పున్నయ్య, యస్. వి. శివయ్య, పీలా రామకృష్ణ, గోళ్ల వెంకటేశ్వర్లు ఉడాకా సుబ్బారావు ప్రసంగించారు. వ్యాస రచన, చిత్ర లేఖనము వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ కాసరనేని సత్యనారాయణ బహుమతులు పంచిరి. బ్లాక్ జన సంబంధ శాఖా సహాయ అధికారి అబ్దుల్ అజీజ్ వందనసమర్పణతో సభ ముగిసినది.

గుంటూరు

జాతీయ గ్రంథాలయ సప్తాహ సందర్భంగా గత గురువారం నాడు గుంటూరులో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ ప్రజా స్వామ్య పటిష్టతకు ఉత్తమ గ్రంథాలు అవసరమని శ్రీసచ్చిదానంద మూర్తి నుడివారు.

గుంటూ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వర్లు గత 16 సంవత్సరములలో గ్రంథాలయాల అభివృద్ధి వాని కృషిని వివరించారు.

గ్రంథాలయాల ఉనికి వాటిలోని గ్రంథాలనుబట్టి గుర్తింపుకు రాగలదని హిందూ కాలేజి లెక్చరర్ శ్రీ బి. ఎస్. ఎల్. హనుమంతరావు అన్నారు.

గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరి అథారిటిచైర్మన్ శ్రీ కె. ఉమామహేశ్వరరావు భవన నిర్మాణానికి స్థల సేకరణకృషిజరుగుచున్నదని నుడివారు.

శుక్రవారము జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్ష వహిస్తూ దేశ పురోభివృద్ధికి అనుగుణంగా ప్రజలనువిజ్ఞానవంతులుగా చేయునవి గ్రంథాలయాలు అని అన్నారు.

తదుపరి ఏ.సి. కాలేజి లైబ్రేరియన్ శ్రీ కె.పి. మధుసూదనరావు గ్రంథాలయములు-వయోజనవిద్య అను విషయముపై ఉపన్యసించారు.

శనివారము జరిగినసభకు శ్రీ యస్. గోపాలకృష్ణమూర్తి జిల్లా జన సంబంధ శాఖాధికారి అధ్యక్షత వహించారు. తదుపరి కె.కె.సి. కాలేజి లెక్చరర్ శ్రీ నాగండ్ల గురుప్రసాదరావు శ్రీ మన్నవ గిరిధరరావు గ్రంథాలయాలు-ఉపయోగాలు అనువిషయముపై ఉపన్యసించారు.

ఆదివారము జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యదర్శిగారైన శ్రీపాతూరి నాగభూషణముఅధ్యక్షత వహించారు. తదుపరి స్ఫూర్తి శ్రీ టి. భాస్కరరావు (లెక్చరర్ ఏ.సి. కాలేజిగుంటూరు) శ్రీ కొండూరి వీరరాఘవాచార్యులు (లెక్చరర్ తెనాలి కాలేజి) "గ్రంథాలయాలు-కాలురు"అను విషయముపై ఉపన్యసించారు.

సోమవారము ఉదయం "గ్రంథాలయములో నాకునచ్చిన పుస్తకము" అను విషయముపై బాల బాలికలకు వ్యాస రచన పోటీ జరుపబడినది.

సాయంత్రము జరిగినసభకు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త అధ్యక్షత వహించారు.

గ్రంథాలయాలు-విద్యార్థులు అను విషయముపై గ్రంథాలయ పితామహ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ శ్రీ వంశీ దేవ్ ఉపన్యసించారు.

మంగళవారము ఉదయం 8-30 గంటలకు"గ్రంథాలయములు-ఉపయోగములు"అను విషయముపై బాలబాలికలకు వ్యాసరచనపోటీ జరుపబడినది.

సాయంత్రము జరిగినసభకు శ్రీ జి. సత్యం (లైబ్రేరియన్, స్టేట్ రీజినల్ లైబ్రరి, గుంటూరు)అధ్యక్షత వహించారు. పెద్దలు భౌతికంగా గతించినను వారివాక్కు గ్రంథస్థముచేయబడి వాటి ద్వారా వారివాణి మనముందు నిలచి మాట్లాడినట్లుగానే యుండును అని నుడివినారు.

తదుపరి శ్రీ పిల్లలమర్రి వేంకట హనుమంతరావు (లెక్చరర్, హిందూ కాలేజి)"గ్రంథాలయాలు-స్త్రీలు"అను విషయముపై ఉపన్యసించారు.

బుధవారము ఉదయం 8-30 గంటలకు చిత్రలేఖనము "గాంధీ-నెహ్రూ" సమాలోచనముపై బాల బాలికలకు పోటీ జరుపబడినది.

సాయంత్రం జరిగిన సభకు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎక్కువమంది డిగ్రీకోర్సు లవారు అన్నిపుస్తకములు కొనలేరు కావున అటువంటివారికి గ్రంథాలయములో రిఫరెన్సు పుస్తకములు చదువుకొని డాక్టరేట్లు పొందవచ్చునని నుడివినారు.

తదుపరి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ దేశ పటిష్టతకు గ్రథాలయాలు ఎక్కువ అవసరము అని వెల్లడించారు.

ఏ. సి. కాలేజి లెక్చరర్ అక్కిరాజు వెంకటేశ్వరశర్మ "గ్రంథాలయాలు-తులు పంచిరి.

దేశంలో తయారుచేసే విద్యుత్పరికరాల దిగుమతి నిషేధం

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి. టి. ఐ)

దేశంలో తయారయ్యే విద్యుత్పరికరాలను విదేశాలనుండి దిగుమతిచేయరాదని ప్రభుత్వం నిశ్చయించినది.

రాజ్యసభలో శ్రీ మోహన్ ధారియా శ్రీ అర్జున్ అరోరాధార్యాదులను పురస్కరించుకొని పరిశ్రమల మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పై విషయమై హామీ ఇచ్చారు.

1970 నాటికి వెయ్యి కోట్ల మీటర్ల వస్త్రాలు అవసరమని అంచనా

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి.టి.ఐ)

దేశాలలో వాడకానికిగాని, ఎగుమతులకుగాని 1970 సంవత్సరంనాటికి వెయ్యికోట్ల మీటర్ల వస్త్రాలు అవసరం కాగలవని, 1973 నాటికి ఈ మొత్తం 1200 కోట్ల మీటర్లకు పెరగగలదనీ అంచనా.

వాణిజ్య ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీకుర్రెహ్ నేడు విషయాన్ని రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానమిస్తూ తెలియజేసారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో పాతమిల్లులకు ఆధునిక యంత్రాలను సమకూర్చదలచినట్లు ఆయన వివరించారు.

గౌడమఠంలో చండీయాగం సమాప్తి

హైదరాబాద్, నవంబర్ 25

నగరంలో రహీంపురా ప్రాంతంలోని గౌడమఠంలో ఈనెల 15వ తేదీ నుండి ఐదు రోజులపాటు శ్రీ మహా విష్ణుచండీయాగాన్ని శ్రీ చామూండేశ్వరీ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.

దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు తోలిరోజున యజ్ఞప్రారంభోత్సవానికి హాజరైనారు.

ఈ ఐదు దినాలలో ప్రతిరోజు ఉదయం వేద పారాయణం, సాయంత్రం హవనం, మహాపూజ యథావిధిగా జరిపారు.

19వ తేదీ పూర్ణాహుతికి సమాచార శాఖమంత్రి శ్రీ కొడాలిహన్మాన్ బాబూజీ హాజరైనారు.

విద్యాలయాలు" అనువిషయముపై ఉపన్యసించారు. తదుపరి గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరి అథారిటి వైస్‌చైర్మన్ శ్రీ కొత్తవల్లి ఉమామహేశ్వరరావు వందన సమర్పణముతో సభ ముగిసింది. సభానంతరము శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు వ్యాస రచన, చిత్రలేఖనము పోటీలలో నెగ్గిన వారికి బహుమతి ప్రదానము చేసారు.

అనంతపురం

జాతీయ గ్రంథాలయ వారోత్సవ సందర్భమున అనంతపుర కేంద్రగ్రంథాలయాధికారులు, కవిత్వపేది, శ్రీ కల్లూరు వేంకట నారాయణరావుకు సన్మానము చేసారు.

శ్రీ కల్లూరు వేంకట నారాయణరావు ఆంధ్రవాఙ్మయ చరిత్ర సంగ్రహము, శ్రీ వీరేశలింగం యుగము మొదలగు విమర్శా గ్రంథములను అశోక చరిత్ర, విద్యారణ్య చరిత్రాది చారిత్రక విద్య ప్రబంధములను, అనుభవ సారము ఇత్యాది ఆధ్యాత్మిక విషయ ప్రబోధములగు గ్రంథములను రచించినారు. అనంతపుర కేంద్రగ్రంథాలయ ప్రారంభకతంతో ఆయనకు ముఖ్యులు.

శ్రీరావు సన్మానమునకు సమాధాన మిస్తూ, నేడు యుగధర్మమే మారినదని మానవుడు నైతికముగ పతనమగుచున్నాడనీ, ఇట్టిపరిస్థితిలో మానవుని నీతి పరునిగ చేయుటకు ఉత్తమ గ్రంథములే శరణ్యములని అన్నారు. పూర్వమువలె గురుశిష్య సంప్రదాయముతో విద్యార్జనము సాధ్యముకాకున్నదనీ, ఉద్గ్రంథములే జ్ఞానార్జనాసక్తులకు ప్రధానసాధనములై నవనీ, అట్టి ఉత్తమ గ్రంథముల నొక్కచోటచేర్చి సద్విద్య నార్జించుటకు సర్వులకు యీ గ్రంథాల యోద్యమము అవకాశము కల్పించుచున్నదనీ కావున ఈ యుద్యమమునకెల్లరు చేయూత నిచ్చుటావశ్యకమని అన్నారు.

సభకు శ్రీ బి. వి. సుబ్బలాజు అధ్యక్షత వహించి, పాఠ్యగ్రంథములశాఖకు ప్రారంభోత్సవము గావించిరి. శ్రీసత్యరంగారావు స్వాగతము పలికిరి. కార్యదర్శి గ్రంథాలయాభివృద్ధిని విశదీకరించిరి. సీనియర్టరు శ్రీ సి హెచ్ నారాయణరావును, సుప్రసిద్ధకవి శ్రీ మొవ్వ వృషాద్రిపతిని, చిత్రకారులు శ్రీ డి. రాజగోపాలరావునుకూడా శాలువలతో సన్మానించిరి. తమకు జరిగిన సన్మానమునకు వారెల్లరు ఉచితరీతిని కృతజ్ఞతను తెలిపిరి. శ్రీ సి. హెచ్. నారాయణరావు ప్రజల కోరికపై తాము మరల సినిమా రంగమున ప్రవేశించి, కళామతల్లిని ఆరాధింతునని పల్కిరి.

అనేక సారస్వత, ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీమతి పి. టి. వసుంధరా శ్రీనివాసన్ బహుమతులు పంచిరి.

శ్రీకాకుళం జిల్లాలో తుపానుబాధితులకై 3 కోట్ల సహాయం

కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు అసెంబ్లీలో రెవిన్యూమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25

వచ్చేనెల కేంద్ర పరిశీలకబృందం వచ్చి పరిస్థితిని మదింపు చేసేలోగా, శ్రీకాకుళంజిల్లా తుపాను బాధితులకు సహాయం చేయడానికిగాను మూడు కోట్ల రూపాయల నిధులను విడుదల చేయవలసిందని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసినది.

శ్రీకాకుళం జిల్లాలో కరువుపరిస్థితిపై రెండుగంటలసేపు జరిగినచర్చకు సమాధానమిస్తూ తుపానువల్ల జరిగిన ఈజిల్లాలోనష్టం28కోట్ల55లక్షల రూపాయలపరకుఉంటుందనితొలిఅంచనాలలో లెక్కవేసినట్టు శ్రీ రాజు చెప్పారు. 16 వేల ఎకరాలలో కొబ్బరితోటలు. మామిడితోటలు నష్టమైనవి. కొబ్బరితోటలు నష్టంకాకుండా ఉంచే ఈఒక్కడేడాదిలోనే 2కోట్ల 50లక్షల రూపాయల ఆదాయం తెచ్చిఉండేవని శ్రీరాజు అన్నారు.

కాత్కాలిక ప్రాతిపదికపై మూడు కోట్ల రూపాయల సహాయాన్ని అర్థిస్తూ నిన్ననే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఉపప్రధాని మొరార్జీదేశాయ్‌కి లేఖ వ్రాసారని మంత్రి వెల్లడించారు.

కేంద్రప్రభుత్వం బహుశా వచ్చేడిసెంబర్‌లో పంపే ఒక పరిశీలకబృందం వచ్చి జరిగిన నష్టాన్ని మదింపుచేసి, ఎంతసహాయం అవసరమవుందో సిఫారుసుచేస్తుంది.

బాధితులకు సత్వరసహాయం అందలేదనే ఆరోపణలను మంత్రి ఖండించారు. సహాయంకోసం ఇదివరకే ప్రభుత్వం రెవిన్యూబోర్డుకు 60 లక్షల రూపాయలు ఇచ్చినది. ఇందులో 10 లక్షల రూపాయలను అత్యవసర పరిస్థితిలో ఇచ్చే తక్కావీ రుణాలుగానూ, 20 లక్షల రూపాయలను ఇళ్లుపోయిన వారికి, ఒక్కొక్కరికి రెండు వందల రూపాయలు మించకుండా, ఇవ్వడానికిగానూ మంజూరు చేసారు. పడవలు వలలు పోగొట్టుకొన్న జాలరులకుఇచ్చేటందుకై 5 లక్షలు మంజూరు చేసారు. 20 రోజులపాటు రోజుకు తలకు కిలో వంటున ఉచితంగా బియ్యం సరఫరా చేయడానికి లక్షరూపాయలు ఇచ్చారు. బాధితులకు సంతృప్తికరంగా సహాయం చేయడానికి పకల చర్యలు గైకొనగలమని మంత్రి హామీ ఇచ్చారు.

అంతకుముందు జరిగిన చర్చలో ప్రతిపక్ష లభ్యులు ప్రభుత్వం సత్వర సహాయాన్ని అందజేయలేదని విమర్శించారు. 21 కోట్ల రూపాయలకుపైగా నష్టం సంభవించగా ప్రభుత్వం వారు 60 లక్షల రూపాయల నష్టమే జరిగినట్టు మొదట అంచనా వేసారని ప్రతిపక్ష నాయకుడు శ్రీ లచ్చన్న ప్రభుత్వాన్ని ఆక్షేపించారు. కొబ్బరి మొదలైన తోటలపై ఆధారపడిన కార్మికులకు వెంటనే సహాయం చేయాలని ఆయన కోరారు. ఉచితంగా

కేరళలో భూస్వామి ఆఫీసుపై సాయుధ ముఠా దాడి

త్రివేంద్రం, నవంబర్ 25 (పి.టి.ఐ)

కేరళలో వరిపంటకు ప్రసిద్ధిచెందిన కుట్టనాడ్ ప్రాంతంలో శ్రీ మరిక్కన్ అనే ప్రముఖ భూస్వామి ఆఫీసుపై సాయుధులైన రెండువందలమంది నేటి మధ్యాహ్నం దాడి జరిపారని కక్కడకు అందిన సమాచారం తెలుపుతున్నది.

దాడి జరిపినవారు మార్క్సిస్టుల నాయకత్వం క్రింద ఉన్న వ్యవసాయ కార్మికులని చెబుతున్నారు.

వారు బరిశెలు, కత్తులు, చాకులు, నాటు తుపాకులు, కర్రలు మొదలైన ఆయుధాలతో దాడి చేసినట్టు ఆ వార్త పేర్కొంటున్నది. వారు రెండు నాటు పడవలలో భూస్వామి ఆఫీసువద్దకు చేరారు. ఆఫీసులో జొరబడిన గుంపు, అక్కడ ఉన్నధాన్యం బస్తాలను, క్రూడ్ ఆయిల్ టిన్నులను చెరువులో పారపేశారు.

ముఠాదారులు గుంపుగావచ్చి, దాడి చేయడంతో భూస్వామి కుమారుడు, అతని అనుచరులు ప్రక్కనఉండేచెట్లలో తలదాచుకున్నారు.

దాడి జరిపిన గుంపు చక్కెలోకిరాళ్ళు రువ్వారనీ, రాళ్ళు తగిలినందున చర్చి భవనానికి కొంత నష్టం సంభవించిందనీ ఆ వార్త తెలుపుతున్నది.

భూస్వామి మనుషులు చాలామంది అక్కడికి పరుగెత్తుకు రావడంచూచి, ముఠాదారులు గాలిలోకి రెండుమూడు రౌండ్లు తుపాకులు పేల్చి, పారిపోయారని ఆ వార్త పేర్కొంటున్నది.

మక్‌నమారాపర్యటనపై మొరార్జీ వివరణ

(1వ పేజీ తరువాయి)

మన దేశంలో పర్యటించారనీ దానికి సంబంధించిన అంశాలపైనే ఆయనతో చర్చలు జరగాయనీ శ్రీ మొరార్జీ చెప్పారు.

మధ్యాంతర ఎన్నికలు జరగనున్న దృష్ట్యా మక్‌నమారా పర్యటనకు ఇది సమయం కాదనీ, ఇప్పుడుపర్యటన జరపాలనే సూచించడం కూడా అసలు పొరపాటేననీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. కె. చటర్జీ అన్నారు.

ఇప్పుడు పర్యటించడంవల్ల వెన్నుతట్టి మనకు ధైర్యం చెప్పడానికే ఆయన వచ్చారనే భావం ఏర్పడుతున్నదనీ శ్రీ చటర్జీ అన్నారు.

తాను ఆ విధంగా భావించడంలేదని శ్రీ దేశాయ్ చెప్పారు. ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి కొంతమందికి అమెరికా అంటేనో లేక మరో దేశమంటేనో గిట్టదు కాబట్టి ఆదేశాలవారెవరూ పర్యటించరాదనేఅభిప్రాయంలో ఏకీభవించజాలననీ శ్రీ మొరార్జీ అన్నారు. మక్‌నమారా కలకత్తా రావడంవల్ల ఏదో హానిజరిగినదని భావించలేను. ఏదో పోసిస్తున్నట్టు ఆయనేమీ మాట్లాడలేదు. మనం ఎంచుకున్న మార్గంలోనే మనకు తోడ్పడాలని ఆయన కోరాడు తప్ప ఆయన నిర్ణయించిన మార్గంలోకాదు. ఆసలుఎవరికైనా ఏదైనా పొరపాటు కనిపిస్తే పద్ధతిలో ఆయన ప్రకటనలు చేసారని చెప్పారు.

వియత్నామ్ యుద్ధంలో చాలా "చెడ్డ చరిత్ర"ఉన్నప్పటికీ మక్‌నమారాకు అధికారికంగా స్వాగతంచెప్పడం పట్ల తమకేమీ అభ్యంతరం లేదనీ అయితే రాజలాంఛనాలతో స్వాగతం పలకవలసిన అవసరమేమిటో కనిపించదని శ్రీ హిరేన్ ముఖ

నేడే చూడండి

వి.వి.వి.ఎస్.ఎమ్. వారి

ఖట్టి విక్రమార్క

[కొత్త ప్రింటు]

ఎన్ టి రామారావు, అంజలి

ఎస్ వి రంగారావు, శాంతారావు

రేలంగి, గిరిజ

అప్సర-లాల్‌దర్వాజ, హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

3 రోజులు మాత్రమే

సుందర్‌లాల్ నహాత వారి

చెల్లెలికోసం

కృష్ణ, రామ్‌మోహన్, రాజబాబు, ముక్కామల, చంద్రకళ, విజయలలిత, దర్శకత్వం: ఎమ్. మల్లికార్జునరావు

ప్రభాత్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు:

మ. 2-45, 6-00, 9-30

అప్సర- లాల్‌దర్వాజ, హైదరాబాద్

నవంబర్ 26, 27, 28 తేదీలు

రోజూ ఉదయం 11-30 ఆట

ఇంటిగుట్టు

ఎన్.టి. రామారావు, ఆర్.నాగేశ్వర రావు, సావిత్రి, రాజసులోచన

రహత్ ముషీరాబాద్

నేడే చూడండి

ఉదయం 10-30 ఆట

మొదటసారి ఉదయం ఆట

చందమామ ఫిల్మ్స్;

దొంగల్లో దొర

(కొత్తప్రింటు)

తా: నాగేశ్వరరావు, ఆర్. నాగేశ్వర రావు, గుమ్మడి, రేలంగి, జమున, జి.వరలక్ష్మి, ఎల్.విజయలక్ష్మి వగైరా

TIVOLI

తదుపరి మార్పు

ఆఖరు రోజులు;

"THE DOUBLE MAN"

నేడే చూడండి! నేడే చూడండి!!

విజయలక్ష్మి-అమీర్‌పేట్ సెలెక్టు-బాలారం

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

బాలా ప్రొడక్షన్స్

బంగారుసంకెళ్లు

దర్శకత్వం సంగీతం:

హారనాథ్ జమున ప్రభాకరరెడ్డి, రాజబాబు అల్లు రామలింగయ్య, రావికొండల రావు, శారదా, జి వరలక్ష్మి, బాలయ్య, రామకృష్ణ గెస్ట్

ప్రభాత-నిజామాబాద్ —పూర్ణాపిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!



బాలాజీ (గోల్కొండ చౌరాస్తా)

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—ఉషా రిలీజ్

4వ సంయుక్త వారం

బసంత్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు అసలు ఆట ప్రారంభం 2-15, 6-00, 9-30

రామా ఆలోక్ శ్రీనివాస్

—లక్ష్మీరిలీజ్—

తెనాలిలో ఈ నెల 14వ తేదీన ఆదాయంపన్ను శాఖాధికారి (శ్రీ) ఎ. రామదాసు నెహ్రూ పుస్తక ప్రదర్శనాన్ని ప్రారంభించినప్పటి దృశ్యం

విదేశ సహాయం రాకుంటే దేశంలోనే వనరుల సేకరణ

లోక్‌సభలో మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి.టి.ఐ) యలవడ్డీ చెల్లిస్తున్నట్టు మరో ప్రశ్నకు విదేశాలనుండి ఎంతమేర సహాయం (శ్రీ) మొరార్జీ సమాధానమిచ్చారు. లభించగలదనే దానిని గురించి ఇప్పటికీ దేశ ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఆ స్పష్టంగా చెప్పలేమని (శ్రీ) మొరార్జీ విధంగా చెల్లించడం కష్టమయేసరికి దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు. వాయిదా కోరామనికూడా ఆయన చెప్పారు.

అవసరమైనంత మేర విదేశసహాయం లభించకపోతే తన స్వంతమార్గాన్ని తాను అవలంబించవలసివస్తుందనీ, భాగ్యతను వదలుకోనీ కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

అవసరమైనంత మేర నిధులు లభించేటట్లు చేసుకోవడానికి ప్రభుత్వం యత్నిస్తుందనీ, ఒక వేళ లభించకపోతే ఇతర మార్గాలను అవలంబించవలసి వస్తుందనీ ఆయన చెప్పారు.

విదేశాలనుండి లభించిన సహాయాన్ని సరిగా ఉపయోగించుకోకపోవడంవల్లనే ఇతర వర్ధమాన దేశాలతో సమానంగా మనకు ఇప్పుడు లభించడం లేదనేమాట సరికాదని ఆయన ఖండించారు. విదేశ సహాయాన్ని సరిగా ఉపయోగించుకోవడంలేదనేమాటనకూడదు. ఒకవేళ ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే అదేదో మనుషుల పొరపాటేనని అటువంటివి చాలా దేశాలలో జరుగుతాయనీ ఆయన చెప్పారు.

విదేశ సహాయం కోసం వేటకు వెళ్లినట్లు ఇటీవల అమెరికా తదితర దేశాలు వెళ్ళవచ్చాక నేది పొరపాటు అభిప్రాయమనీ, సహాయమనేది సంప్రతింపుల ద్వారా లభించేటుకోసేదే తప్ప వేట ద్వారా కాదనీ (శ్రీ) మొరార్జీ అన్నారు.

ప్రపంచ బ్యాంకు సమావేశాలకు హాజరవడానికి వెళ్లాను తప్ప చర్చలు జరపడానికి కాదనీ, అదీకాక అధికారికంగా అంతకుముందేచర్చలు ప్రారంభమైనాయనీ ఆయన వివరించారు.

అసలు అప్పు ఎంత తెచ్చుకుంటున్నామో దానిక్రింద అయ్యే ఖర్చు కూడాఅదేమొత్తానికేనే స్థితిపస్తున్నదని (శ్రీ) కృష్ణసలానీ అన్నారు.

ఆ పరిస్థితి వచ్చేసరికి మనఎగుమతులు కూడా పెరుగుతాయనీ, ఆ ఎగుమతులపై వచ్చే ఆదాయంతో వడ్డీచెల్లించి వేయవచ్చునీ (శ్రీ) మొరార్జీ సమాధానమిచ్చారు.

అవసరమైనంతమేర విదేశసహాయం లభించకపోతే కొత్త ప్రాజెక్టులను చేపట్టే అవకాశం తేలకపోతేనా అనే సభ్యుల ప్రశ్నలను ప్రస్తావిస్తూ, విదేశసహాయం రాకపోతే మరోమార్గం చూసుకోవలసి వస్తుందని (శ్రీ) దేశాయ్ సమాధానమిచ్చారు.

గత రెండు మూడేళ్లలో పాకిస్తాన్ అభివృద్ధిగేలే మనకంటే అధికంగా నున్నదని కొంతమంది సభ్యులు అన్నారు. ఆ విధంగా పోల్చరాదని (శ్రీ) దేశాయ్ అన్నారు.

రూపాయలలో చెల్లించే దేశాలకు మనే ఎగుమతులపై కంటే స్వేచ్ఛా ప్రపంచానికనేనే ఎగుమతులపైనే అధికంగా ఆదాయం లభిస్తుందని (శ్రీ) మొరార్జీదేశాయ్ చెప్పారు.

విదేశాలనుండి తెచ్చుకున్న రుణాలపై సంవత్సరానికి 161 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లించేటట్లు కనిపిస్తున్నదని (శ్రీ) ఫెర్నాండెజ్ అన్నారు.

చవాన్‌పై హక్కుల తీర్మానం గురించి స్పీకర్ నిర్ణయంవాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 26 (పిటిఐ) ఎస్.ఎస్.పి. సభ్యుడు (శ్రీ) మధులిమాయే అరెస్టు గురించి సభకు అందజేసిన సమాచారాన్ని పురస్కరించుకొని హోంమంత్రి (శ్రీ) వై. బి. చవాన్‌పై (శ్రీ) జార్జి ఫెర్నాండెజ్ ప్రవేశపెట్టిన హక్కుల తీర్మానాన్ని పరిశీలించేందుకు ఒప్పుకోవడానికి స్పీకర్ (శ్రీ) ఎస్. నంజప్పరెడ్డి నేడు లోక్‌సభలో చెప్పారు.

ఏయేసెక్షన్ల క్రింద లిమాయేపై చర్యలకై కోరారనే విషయానికి సంబంధించి మెజిస్ట్రేట్ రిపోర్టు ఆధారంగా (శ్రీ) చవాన్ ముందు సభకు అందజేసిన సమాచారం ఆ తరువాత చేసిన ప్రకటనదో భేదిస్తున్నదనేది (శ్రీ) ఫెర్నాండెజ్ ఆరోపణలలో ప్రధానమైనది.

నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు 144 సెక్షన్ క్రింద (శ్రీ) లిమాయేను అరెస్టు చేసినట్టు మేజిస్ట్రేటు రిపోర్టులో ఉన్నదనీ, అయితే శిక్షాస్మృతిలోని 107వ సెక్షన్ క్రింద, 151వ సెక్షన్ క్రింద, ఐ.పి.సి. 188వ సెక్షన్ క్రింద ఆయనను అరెస్టు చేసినట్టు ఆ తరువాత (శ్రీ) చవాన్ తమ ప్రకటనలో పేర్కొన్నారని (శ్రీ) ఫెర్నాండెజ్ చెప్పారు.

ఇదంతా చూస్తే దానిలో ఏదో ఉన్నట్టు కనిపిస్తున్నదని (శ్రీ) ఫెర్నాండెజ్ అన్నారు.

సభకు న్యాయరంగే విషయంపై తరువాత నిర్ణయం ప్రకటిస్తానని స్పీకర్ (శ్రీ) ఎస్. నంజప్పరెడ్డి నేడు లోక్‌సభలో చెప్పారు.

వృద్ధ కాంగ్రెస్‌వాది మౌన సత్యాగ్రహం

మచిలీపట్టణం, నవంబర్ 25 (పి. టి. ఐ.)

వీధులలో పశువులు విచ్చలవిడిగా విహరిస్తుండడాన్ని అదుపులో పెట్టలేకపోయినందుకు నిరసన తెలియజేస్తూ "ఆంధ్రకేసరి" వారపత్రిక సంపాదకుడు (శ్రీ) పి. లక్ష్మీపతిశాస్త్రి గత వారం రోజులుగా మౌనసత్యాగ్రహం సాగిస్తున్నారు.

పెద్ద పోస్టాఫీసుమార్గంలో కార్లు, లారీలు ఇరవైకంటాలు ఎదురెదురు దిక్కులలో పయనించకుండా, ఒకే దిక్కులో పయనించడాన్ని అనుమతిస్తూ ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కోరుతున్నారు.

(శ్రీ) శాస్త్రిగారి వయస్సు 72 సంవత్సరాలు. ఆయన ఇదివరకు ఒకసారి ఇలా మౌనదీక్ష పూనారు. ఆనాటి అధికారుల హామీపై అప్పట్లో విరమించారు.

ఇటీవల ఒక పశువు దారినపోయే వ్యక్తిని పొడిచి చంపిన సంఘటనకు బాధపడి వృద్ధ కాంగ్రెస్‌వాది (శ్రీ) శాస్త్రి తిరిగి మౌనసత్యాగ్రహానికి పూనుకొన్నారు.

చెన్నారెడ్డి ఎన్నిక వివాదంపై వాదం కొనసాగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 25 (యు.ఎన్.ఐ) మాజీ మంత్రి చెన్నారెడ్డి ఎన్నికల పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు వాదోపవాదాలు మళ్ళీ ప్రారంభమైనాయి.

కోర్టు క్రితంసారి వాయిదా పడినప్పుడు వాదిస్తున్న డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ (శ్రీ వందేమాతరం రామచంద్రరావు వకీలు) తమ వాదాన్ని కొనసాగిస్తూ 1967 జనవరి ఒకటవ తేదీనాడు తాండూరులో ఆదమ్‌ఖాన్ ఇంట్లో ఒక విందు జరిగినదని ఆ విందులో ఒకమతం వారందరికీ డాక్టర్ చెన్నారెడ్డి కేటాయింపు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. ఆ విందుకు ఎన్నికలలో సంబంధంలేదన్న వాదాన్ని ఆయన ఖండించారు. అది ఎన్నికలవిందే ఆ ఒక్క విందుకోసమే డాక్టర్ చెన్నారెడ్డి తాండూరు వెళ్లారు. ఇద్దరు మునిసిపల్ కౌన్సిలర్లను ఇతర ప్రముఖులను పిలిచారు. ఇవిగాక ఆ విందులో డాక్టర్ చెన్నారెడ్డి, ఆదమ్‌ఖాన్‌చేసిన ప్రసంగాలే దానికి సాక్షి అని (శ్రీ) సింఘ్వీ అన్నారు.

షెడ్యూల్డు తరగతుల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ నియామకం

తీర్మానానికి రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 25 (యుఎన్ఐ)

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల సంక్షేమ విషయాలపై పార్లమెంటరీ కమిటీ నియామకానికి ఉద్దేశించిన ప్రభుత్వ తీర్మానాన్ని రాజ్యసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించినది.

తీర్మానంపై జరిగిన చర్చకు సాంఘిక సంక్షేమ, న్యాయశాఖామంత్రి (శ్రీ) పి. గోవిందమీనన్ సమాధానమిస్తూ, షెడ్యూల్డు తరగతుల ప్రయోజనాల పరిరక్షణతో దర్శకర్తగావ్యవహరించడానికి పార్లమెంటరీ కమిటీని నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించినట్టు చెప్పారు. సాంఘిక సంక్షేమశాఖ చేపట్టే కార్యక్రమాలను పరిశీలించి తగిన సూచనలు, సలహాలుచేయడం ఈ కమిటీ కర్తవ్యం.

రాష్ట్రస్థాయిలో కూడా ఇట్టి కమిటీలను ఏర్పాటు చేయాలని (శ్రీ) గోవిందమీనన్ రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేసారు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల సంక్షేమానికి ప్రభుత్వం గత ఇరవై సంవత్సరాలలో ఏమీ చేయలేదన్న ఆరోపణలను సాంఘిక సంక్షేమ శాఖ ఉపమంత్రి (శ్రీ) జె. బి. ముత్యాలరావు ఖండించారు.

ఉపమంత్రి అంతకుముందు చర్చలో జోక్యం కల్పించుకుంటూ, ఈ విషయంలో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలు నిరాధారమైనవనీ, వాస్తవ పరిస్థితికి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు.

విదేశాలకు వెళ్లేవారి పల్లా ఫ్రాంక్ నిల్వలు తగ్గకుండా ఫ్రాన్స్‌చర్య

పారిస్, నవంబర్ 25 (రాయిటర్)

ఫ్రాన్స్ నుండి విదేశ పర్యటనకు వెళ్ళే వారు 500 ఫ్రాంకులకంటే ఎక్కువ సొమ్ము తీసుకు వెళ్లరాదని ఫ్రెంచి ప్రభుత్వం నేడు నిర్బంధాలు విధించినది.

500 ఫ్రాంకులు 756 రూపాయలకు సమానం.

దేశం నుండి ఫ్రాంకులు విదేశాలకు చేరకుండా ప్రభుత్వం తలపెట్టిన అనేక చర్యలలో ఇదొకటి.

రైళ్ళకు అవరోధాలు కల్పిస్తే కఠినంగా శిక్షించడానికి బిల్లు

"ఫాసిస్టు" విధానమని లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 25 (పి.టి.ఐ)

రైలు మార్గంపై లైటాయించడం పికెటింగ్ జరపడం మొదలైన చర్యల ద్వారా రైళ్ళరాకపోకలకు అవరోధం కల్పించేవారు కఠినతరమైన శిక్షలకు, జుర్మానాలు విధించాలన్న ప్రతిపాదనను "ఫాసిస్టు" చర్యగా నేడు లోక్‌సభలో ప్రతిపక్షాలవారు విమర్శించారు.

గత సెప్టెంబర్ 19వతేదీ కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెకుముందు జారీచేసిన ఆర్డినెన్సుకు శాసన ప్రతిపత్తి కల్పించడానికిగాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై చర్చ సమయంలో ప్రతిపక్ష సభ్యులు పై విధంగా విమర్శించారు.

రైల్వే ఉద్యోగులు లేదా ఇతరులు ఎవరైనా సరే రైలు మార్గంపై లైటాయించడం, పికెటింగ్ జరపడంవంటి పద్ధతులద్వారా రైళ్ళ రాకపోకలకు ఆటంకం కల్పించినపుడు, వారికి రెండేళ్ళగాకా లైటుశిక్ష, 500 రూపాయిల వరకు జుర్మానా విధించడానికి అవకాశం కల్పించేదం ఈ బిల్లు ఉద్దేశం

అనుమతిలేకుండా క్రైయిస్లను ఎక్కడంలేదు అక్కడ పడలిపేసి, డ్యూటీ నుండి దిగిపోయే రైల్వే ఉద్యోగులను కూడా పై విధంగా శిక్షించాలని సంకల్పించారు.

ఇటువంటి చట్టం లేకపోతే, రైళ్ళ రాకపోకలకు బుద్ధిపూర్వకంగాకల్పించే అవరోధాలను ఎదుర్కొనడం సాధ్యం కాదన్న (శ్రీమతి) సుచేత కృపలానీ వాదనను సమర్థిస్తూ కాంగ్రెస్ సభ్యులు బిల్లును బలపరచారు.

రైల్వేల నిర్వహణ, క్రైయిస్లు రాకపోకలకు బుద్ధిపూర్వకంగా అవరోధాలు కల్పించే వారిని శిక్షించడం "రమణనీతి" లేదా "ఫాసిస్టు పద్ధతి" ఎలా అవుతుందని (శ్రీ) ఆర్.డి. భండారి (కాం) ప్రతిపక్షాలవారిని ఎదురు ప్రశ్న వేసారు.

బిల్లుపై పరిశీలనను వాయిదా వేయించడానికి ప్రతిపక్ష సభ్యులు యత్నాలు ఫలించలేదు. ఈ శాసనం న్యాయశాస్త్ర సమ్మతమా కాదా అనే విషయాన్ని నిర్ధారించుకోవడానికి అటార్నీ జనరల్‌ను సభకు రప్పించి, ఆయన అభిప్రాయం తెలుసుకోవాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

రైల్వేల మంత్రి (శ్రీ) సి. ఎం. పూడాచా బిల్లును సభవారి పరిశీలనకు ప్రతిపాదించకముందే, ఆర్డినెన్స్ పట్ల అసమ్మతి ప్రకటిస్తున్నతీర్మానాన్ని (శ్రీ) జార్జి ఫెర్నాండెజ్ (ఎస్. ఎస్. పి.) ప్రవేశపెట్టారు.

(శ్రీ) ఫెర్నాండెజ్ తీర్మానంపై ముందు చర్చ జరగాలన్న ప్రతిపక్షాల వారి వాదాన్ని డిప్యూటీ స్పీకర్ తోసిపుచ్చిన అనంతరం, బిల్లుతోపాటు ఫెర్నాండెజ్ తీర్మానంపై కూడా చర్చ ప్రారంభమైనది.

దుకాణాల బిల్లుపై శాసనసభ పునఃపరిశీలన

హైదరాబాద్, నవంబర్ 25 (యు. ఎన్. ఐ)

ఆంధ్రప్రదేశ్ దుకాణాలచట్టం సవరణ బిల్లును ఆమోదించకుండా గవర్నర్ (శ్రీ) భండూభాయ్ దేశాయ్ శాసనసభలో పునఃపరిశీలన నిమిత్తం తిప్పి పంపారు.

దుకాణాలు తదితర సంస్థలకు ఆదివారం బదులు సోమవారాన్ని సెలవు దినంగా ప్రకటించే ఈ సవరణను వ్యతిరేకిస్తూ వ్యాపారవాణిజ్య వర్గాలనుండి తమకు విజ్ఞాపనలు అందినందున బిల్లును పునఃపరిశీలించాలని ఆయన ఉభయ సభలను కోరారు.

హరిజన యువకుని హత్యపై సత్వర దర్యాప్తునకు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 25

మహబూబ్ నగరకు 14 మైళ్ల దూరంలోని దేవరకద్ర గ్రామంలో గత ఆగస్టు నెల నాలుగవతేదీ రాత్రి బుద్ధప్పటనే హరిజన యువకుని హత్య జరిగిన సంఘటనపై పోలీసులు ఇంతవరకు దర్యాప్తు పూర్తి చేయ [illegible] అలక్ష్యం చేసారని ఆయన ఆరోపించారు. నిజామొద్దీన్ (శ్రీ) అహ్మద్ హుసేన్, కాంగ్రెస్ సభ్యుడు (శ్రీ) కంబయ్య ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

రెండవ పర్యాయం హరిజన యువకుని శవాన్ని పోస్టుమార్టం చేశారనీ అటు తర్వాత కూడా నేరస్తులను పట్టుకొనలేక పోవడం అపోహలకు దారి తీస్తున్నదని ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని కేసు దర్యాప్తు న్యాయంగా జరిగేటట్టు చూడాలని ప్రకటనచేసిన నాయకులు విజ్ఞప్తి చేసారు.

కేరళ ప్రభుత్వాన్ని కూలదోయడానికి మతోన్మాదుల కుట్ర

మార్క్సిస్టు పార్టీ నాయకుల విమర్శ

పాలఘాట్, నవంబర్ 25 (యుఎన్ఐ)

కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర జరుగుతున్నదని ముఖ్యమంత్రి (శ్రీ) నంబూద్రిపాద్, మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి (శ్రీ) పి. సుందరయ్య, రాష్ట్ర కమిటీ కార్యదర్శి (శ్రీ) ఎ. కె. గోపాలన్ చెప్పారు.

ఆత్మరక్షణ పేరిట ప్రతిఘటనకు కేంద్ర న్యాయశాఖామంత్రి (శ్రీ) పొనాం పల్లి గోవిందమీనన్ ప్రజలను రెచ్చగొట్టుటకు కాంగ్రెస్, జనసంఘ్, ఆర్. యస్. యస్. ల మద్దతుతో అంగడిపురంలో ఆందోళన జరపడం పోలీస్ స్టేషన్లపై ఇటీవల దాడులు జరపడం మొదలైనవన్నీ ఆకుట్రలో భాగమేనని గత రాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ మార్క్సిస్టు పార్టీ నాయకులు చెప్పారు.

పూజా పునస్కారాలు చేసుకొనే స్వేచ్ఛ పేరిట హిందువులలో మతోద్రేకాలను రెచ్చగొట్టడానికి సర్వోదయ నాయకుడు (శ్రీ) కేలప్పన్ సిద్ధపడ్డారని (శ్రీ) సుందరయ్య విమర్శించారు.

ఐక్య సంఘటనను అధికారంలోకి పంపిన కేరళ ప్రజలు ఆ కుట్రలన్నిటినీ భగ్న పరుస్తారని ఆయన ఆశాభావం ప్రకటించారు.

గాంధేయ వాదినని చెప్పుకొనే కేలప్పన్ వంటివారు కాంగ్రెస్, జనసంఘ్, ఆర్. యస్. యస్. మతోన్మాదులు రెచ్చిపోవటం చేయడం దురదృష్టకరమని (శ్రీ) గోపాలన్ అన్నారు.

ఆ బహిరంగ సభకు పూర్వం పెద్ద ఊరేగింపు జరిగింది.

లోక్‌సభలో కొత్త సభ్యురాలి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 25 (యు.ఎన్.ఐ)

మైసూరు రాష్ట్రంలోని మధుగిరి నియోజక వర్గంనుండి ఎన్నికైన (శ్రీమతి) సుధారెడ్డి నేడు ప్రమాణస్వీకారం చేశారు.

హైదరాబాద్ అర్బన్ తాలూకా

తహసిల్దార్ కార్యాలయం

అమ్మకం ప్రకటన

దిగువతెల్పిన ఆస్తి ఆదే ప్రదేశంలో 5-12-1968 తేదీ ఉదయం 11-00 గంటలకు బహిరంగవేలంలో అమ్మబడును. కొనదలచేవారు వేలంలో పాటపాడవచ్చును. అమ్మకం అయిపోయిన వెంటనే మొత్తం పైకంలో 10% చెల్లించవలెను. అమ్మకం ఇతర నిబంధనలు వేలం సమయంలో చూడవచ్చును.

అమ్మకానికిగల ఆస్తి షెడ్యూల్

హైదరాబాద్ అర్బన్ తాలూకా, గగన్ మహల్ లో సర్వే నెం; 77లో (కొత్త) 1 ఎకరం 19 గుంటలు అనగా సుమారు 7189. చ.గజముల ప్లాట్.

తహసిల్దార్

అర్బన్ తాలూకా

అమ్మకం

మంచి స్థితిలో నడుస్తున్న స్టుడ్ బేకర్ పికప్ వాన్ 1952 మోడల్. ఆఫర్లు కవరులో పుంచి మూసివేసి పైన "స్టుడ్ బేకర్ పికప్-వాన్" అని వ్రాసి ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజుల లోపు దిగువ తెల్పిన వారికి అందజేయవలెను. దిగువ వారితో టెలిఫోన్‌లో ముందుగా నియామకం చేసుకొని ఫ్యాక్టరీ ఆవరణలో పనివేళలలో వాహనమును తనిఖీ చేసుకోవచ్చును. ఏ కారణం చూపక ఏ ఆఫరయిన లేదా అన్ని ఆఫర్లు నిరాకరించుటకు రంపేసి వారు హక్కు గలిగిస్తున్నారు.

కమర్షియల్ ఆఫీసర్

ప్రాగాటూల్స్ లిమిటెడ్

6-3-8/82, కవాడిగూడ రోడ్. సికిందరాబాద్-3

(టెలిఫోన్; 78594)

(LSP)

సంపూర్ణ ఆరోగ్యం పొందండి!

సంపూర్ణ విశ్వాసం ఉంచి నేడే ప్రఖ్యాతి గాంచిన డా॥ మల్లిక్ గవర్నమెంట్ రిజిస్టర్డ్ గారిని సంప్రదించండి సరళుల బలహీనత, పైల్సు మొదలైన అనేక వ్యాధులు నుండి వెంటనే ఆరోగ్యం పొందుటకు డాక్టర్ గారు ప్రత్యేకమైన చికిత్స చేయుదురు. నిరాశ చెందిన అనేక రోగులకు చికిత్స చేసి సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చారు. మీరు ఖర్చుచేసే డబ్బులకు తగినమందులు ఇచ్చి గ్యారంటీగా చికిత్స చేయుదురు

ఉదయం 9 గం॥ నుంచి మ॥ 1-00 సా॥ 6-00 గం॥ నుంచి 9-00 గంటల వరకు సంప్రదించవచ్చు.

మోడరన్ డిస్పెన్సరి

నారాయణగూడ గాంధి విగ్రహం వద్ద జాక్‌మహల్ హోటల్ అండ్ కేఫ్ మధ్యన మొదటి అంతస్తు

హైదరాబాద్

(BAP)

లెక్కలు వ్రాసుకోడం, చూసుకోడం చిరాగ్గానే వుంటుంది

కాపీ, తప్పనిసరిగా చేసుకోవాలి. మీరు చేసుకొనే బదులు, ఆ చిరాకు పనిని యూకో బ్యాంకుకు వదిలేయండి.
మీరు చేయవల్సినదల్లా ఓ కరెంట్ లేక సేవింగ్స్ బ్యాంక్ అకౌంటును మొదలుపెట్టి, నెల నెలా మీరు చెల్లించవల్సిన బిల్లులను యూకో బ్యాంక్ చెక్కులు ఇచ్చేయండి. మీ జమా ఖర్చులను యూకో బ్యాంకే చూసుకుంటుంది.



హెడ్డాఫీసు: కలకత్తా

కమల్ - హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-30 గం.
వెలుగు నీడలు
తా:- నాగేశ్వరరావు, జగ్గయ్య, శోభన్, సావిత్రి, గిరిజ వగైరా

రాజేశ్వర్ - సికింద్రాబాద్
నేడే చూడండి
ఉదయం 10-30 గం.
మొదటిసారి ఉదయం ఆట
వాగ్దానం
తా:- నాగేశ్వరరావు, గుమ్మడి, పద్మనాభం, కృష్ణకుమారి వగైరా.

నవంబర్ 30 తేదీని జ్ఞాపకముంచుకోండి
రాజేశ్వరరావు సంగీతోత్సవం
కనీ, వినీ ఎరుగని సంగీత కార్యక్రమాల విని ఆనందించుటకు సదవకాశం.
లేడీ హైదరీ క్లబ్
హైదరాబాద్‌లో సాయంత్రం 6-00 గంటలకు
తెలుగు చలన చిత్ర రంగంలోని ప్రముఖ సంగీత గాయకులు పాల్గొనుచున్నారు.
రాజేశ్వరరావు, మంటపాల, పి. బి. శ్రీనివాస్, నూతనపెద్ది, పిఠాపురం, సుశీల, జానకి
మీరు కోరుకొన్న 36 పాటలతో మిమ్ముల రంజింప జేస్తారు.
నేడే మీ సీటును బుక్ చేసుకోండి ప్రోగ్రామ్ పామ్ఫ్లెట్‌ను (50 పైసలు) కొనియెడల "సిమ్లా" బుక్ సెంటర్ బహుమతి పొందుటకు లక్కీ కూపన్ పొందగలరు.
టెట్లు: రు: 25/- 10/- 5/-
టికెట్లు లభించే ప్రదేశాలు: ప్రెస్ క్లబ్, ఫతేమైదాన్, (ఫోన్: 32660) సురియు తాజ్‌మహల్ గ్రూప్ హోటళ్ళు.
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సహాయార్థం

నేడే చూడండి
నవంబర్ 26 (ప్రొడక్షన్)
★ అగ్నిరవ్వ ★



అశోక్ - హైదరాబాద్ చిత్రాణి - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు, 2-30, 6-00, 9-30
—దివ్యదత్త—

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రేక్షకులు ప్రముఖంగా పొగడుచున్న చిత్రం
అంబులీదేవి సమర్పించు చిన్ని బ్రదర్స్ వారి
కుంకుమ బరిణి
కథ: పి. పుల్లయ్య
సంగీతం: ఆదినారాయణరావు
అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, కాంతారావు, రాజశ్రీ, శోభన్ బాబు, విజయలలిత, గీతాంజలి, పద్మనాభం
సెంగర్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6.00, 9-30
రాజరాజేశ్వరి-వరంగల్
మీర్పేట్ ప్యాలెస్-నిజామాబాద్
—వాడి రిలీజ్

నిరవధికంగా ఈజిప్టు యూనివర్సిటీలన్నిటి మూసివేతకు ఉత్తర్వు

విద్యార్థి ఉద్యమాన్ని అరికట్టడానికి నాసర్ ప్రభుత్వ చర్య

అలెగ్జాండ్రియా, నవంబర్ 25 (రాయిటర్)

అలెగ్జాండ్రియా విశ్వ విద్యాలయ విద్యార్థులు నిన్న టి రెండవరోజున కూడా ప్రదర్శనలు జరిపి విశ్వవిద్యాలయ ఆవరణలోనే బైఠాయించి ఉండడంతో చివరకు ఆ భవనాలను సాయుధ పోలీస్ దళం నిన్న చుట్టుముట్టినది.

నానాటికీ విస్తృతమవుతున్నవిద్యార్థి ఉద్యమాన్ని అరికట్టే ఉద్దేశ్యంతో ఈజిప్ట్‌లోని నాలుగు విశ్వవిద్యాలయాలతో సహా ఉన్నత విద్యాసంస్థలన్నిటిని నిరవధికంగా మూసివేసారు. మళ్ళీ ఉత్తర్వుచేసే వరకూ ఆసంస్థలను మూసి ఉంచాలని నాసర్ ప్రభుత్వం నిన్న ఆదేశాలు జారీ చేసింది.

ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన సాయుధ పోలీసులు ఎందలాది మంది విశ్వవిద్యాలయ భవనాలకు వెళ్ళే మార్గాలన్నిటిపైన నిలచి రాకపోకలు స్తంభింప చేసారు. ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఐదవ అంతస్థులో విద్యార్థులు ఉన్నారు. మరో ఎర్గం అలెగ్జాండర్ వీధిలో ప్రదర్శన జరిపింది.

నలుగురు విద్యార్థులనిండుప్రాణాలు బలిగొన్న మస్సోరాకాల్పుల సంఘటన పట్ల నిరసన సూచనగా విద్యార్థుల ప్రదర్శనలు ప్రారంభమైనాయి.

వియత్నాంగ్‌తోటి నేరుగా చర్చలు

దక్షిణవియత్నామ్ ప్రధాని ప్రకటన

న్యూయార్క్, నవంబర్ 25 ఎ.పి

దక్షిణ వియత్నామ్ జాతీయ విమోచన సంఘటన ప్రతినిధులతో తాము నేరుగా చర్చలు జరపగలమని దక్షిణ వియత్నామ్ ప్రధాని క్రాన్ వాన్ హుహాంగ్ అన్నారు.

వియత్నాంగ్ వారు తమ ప్రతినిధి వర్గాన్ని చర్చలకుపైగాన్ పంపవచ్చునీ ఒకవేళ వారికి అదిఇష్టం లేకపోతేమరో దేశంలోనైనా సమావేశం కావచ్చునని నిన్న ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

పారిస్ చర్చలలో తమ ప్రతినిధి వర్గం పాల్గొనవచ్చునీ, అయితే అక్కడ మాత్రం వియత్నాంగ్‌కు ప్రత్యేకప్రాతినిధ్యం ఉండరాదనీ ఆయన చెప్పారు.

గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీ చర్చ

(1 వ పేజీ తరువాయి)

తేని వ్యవసాయ భూములన్నిటినీ సర్వే చేసి, ఐదేసి గ్రామాల కొకటి వంతున జాబుల ప్రత్యేకానికి పథకం తయారు చేయాలని ఆయన సూచించారు.

ప్రాజెక్టుల క్రింది బంజర్ల పంపిణీని శీఘ్రగతిన ముగించాలని ఆయన కోరారు.

గ్రామ పంచాయతీలు భారీఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా, వాటి ఆర్థిక వనరులను పెంపొందించాలనీ, గ్రామ స్థాయిలో అభివృద్ధి కృషి నిర్వహణ సంస్థల సమన్వయం జరగాలనీ ఆయన అన్నారు.

అనావృష్టి ప్రాంతాల సహాయార్థం వెంటనే చర్యలు గైకొన్నందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు.

కాస్ట్రి పరిపాలనా యంత్రాంగం పై స్థాయిలో వ్యయభారం అధికమైనదనే విమర్శలో కొంత నిజం లేకపోలేదనీ, పరిపాలనా వ్యయాన్ని 15 నుండి 20 శాతం మేరకు తగ్గించి, ఆ మొత్తాన్ని అభివృద్ధి కృషికి వినియోగించాలని ఆయన కోరారు.

చర్చ రేపు కొనసాగుతుంది.

నగరంలో నేడు

సికింద్రాబాద్ మండల జనసంఘం ఆధ్వర్యాన సాయంత్రం 6-30 గంటలకు సీతాఫలమండి బస్‌స్టాప్ సమీపంలోని ఆర్యసమాజ మైదానంలో సభ జరుగుతుంది.

ఫార్మింగ్టన్ గని కార్మికులజాడ తెలియనిస్థితి

ఫార్మింగ్టన్, పశ్చిమ వర్జీనియా, నవంబర్, 25 (రాయిటర్)

కన్సాలిడేటెడ్ కంపెనీకి చెందిన గనులలో సంభవించిన ప్రేలుడుప్రమాదంలో చిక్కుకొనిపోయిన 78 మందిలో ఇంతవరకు ఎవరు ఆచూకీ తెలియలేదు. ఈ కార్మికులకై గనులలో అన్వేషణ సాగించిన బృందం సభ్యులు విఫలులై తిరిగి వచ్చినారు.

ఈ గనులలో ప్రేలుడు సంభవించిన చిహ్నాలు మాత్రం అక్కడక్కడ గోచరించినవి కాని ఈకార్మికులజాడ లభించలేదని ఈ బృందం సభ్యులు చెప్పారు.

హనోయ్ శాంతినే కోరుతున్నట్టు క్లిఫర్డ్ ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 25 రాయిటర్

వియత్నామ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని హనోయ్ కోరుతున్నట్టు తమకునమ్మకం ఏర్పడినదని అమెరికా రక్షణ మంత్రి క్లిఫర్డ్ నిన్న ఇక్కడ అన్నారు.

జాన్సన్ కూడా శాంతినే కోరుతున్నారని టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం కమ్యూనిస్టులు జరిపిన దాడులు విఫలం కావడం, అపారమైన జననష్టం వాటిల్లడమే హనోయ్ వైఖరి మారడానికి కారణమని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

'వియత్నామ్ శాంతి గీతాలు'

హవ్యా, నవంబర్ 25 (ఎ.ఎఫ్.పి)

వియత్నామ్‌లో శాంతి తక్షణమే పోరాట విరమణకోరుతూ స్థానిక విద్యార్థి రచించినగీతాలుఈప్రాంతంలో విశేషంగా ప్రచారంలోకి వచ్చినవి.

విషాదకరమైన యుద్ధంపట్ల విచారాన్ని వ్యక్తంచేసే ఈగీతాలు హవ్యా కాండ నిలువుదల నేకాక, వియత్నామ్ ఎకీకరణ, అమెరికాతోనూ పరదేశం తోడ్పాటులేకుండా స్వేచ్ఛాయుత జీవనాన్నిపైతం కోరుతున్నాయి.

ఈగీతాలను టేప్ పై రికార్డుచేసారు స్థానిక ప్రదుత్వ రేడియోకేంద్రం [illegible]

గుంటూరు జిల్లా టీచర్సు గిల్డ్ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు, నవంబర్ 25

గుంటూరు జిల్లా టీచర్సు గిల్డునకు ఈక్రింది కార్యవర్గ మెన్నుకొనబడింది. ఉపాధ్యక్షులు శ్రీ ఐ. కృష్ణమూర్తి రెడ్డి (పిట్టలవారి పాలెం) ఎం. వెంకట రత్నం (కావూరు) సంయుక్త కార్యదర్శి షేక్ ఫరీద్ (మురికిపూడి) శ్రీ టి. సంజీవరావు (నంబూరు) శ్రీయుతులు వై. బాపయ్య (తురుమెళ్ళ) డి. ఎస్. మల్లికార్జున రావు (పెదకూరపాడు) గారాలు రాష్ట్ర టీచర్సు యూనియన్‌కు సభ్యులుగా ఎన్నికైనారు.

జిల్లా టీచర్సు గిల్డు అధ్యక్షులుగా శ్రీ ముత్యేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ గురవారెడ్డి గారలు లోగడనే [illegible]

హరిజనోద్ధరణకై వి. రామారావు కృషికి శాసనసభ్యులజోహార్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25

శాసన సభ్యుడు శ్రీ వి. రామారావు మృతికి రాష్ట్ర శాసన సభ నేడు సంతాపం ప్రకటించినది.

హరిజనులు తదితర దళిత జాతుల సముద్ధరణకై శ్రీ వి. రామారావు యావజ్జీవితం కృషి సాగించారని సభలో అన్ని రాజకీయ పార్టీలసభ్యులు ప్రస్తుతించారు. ఆయన కుటుంబ సభ్యులకు సామభూతి తెలియ జేసారు.

శాసనసభ్యుడు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి (కాంగ్రెస్) మాను ఈ సభలో సభ్యుడుగా కొనసాగినంతకాలం తన వేతనంనుండి ప్రతినెలావందరూపాయలు స్వర్గీయ రామారావు కుటుంబానికి విరాళంగా ఇస్తానని వాగ్దానం చేసారు.

రామారావు కుటుంబానికి తాను నూటపదహార్లు విరాళంగా ఇస్తున్నట్టు పోకుల గున్నయ్య ప్రకటించారు.

రామారావు మృతిపట్ల సంతాపం వ్యక్తంచేసే తీర్మానంపై ప్రసంగించిన పెక్కుమంది సభ్యులు ఆయనకుటుంబానికి ఆర్థికసహాయం చేయవలసిన అవశ్యకత కలదని అన్నారు.

తీర్మానాన్ని రెవెన్యూ మంత్రి వి. వి. రాజు ప్రతిపాదిస్తూ, సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికై శ్రీ రామారావుఅవిశ్రాంతమైనకృషిచేసినారనీ శ్రీ రామారావు మృతివల్ల రాజకీయ సాంఘిక సేవా రంగాలలో ఏర్పడిన లోటును తీర్చడం కష్టమని ఆయన అన్నారు.

రామారావు మృతి రాష్ట్రానికి ఒక పెద్ద నష్టమని ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతులచ్చన్న అన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ అరిగె రామస్వామి ప్రసంగిస్తున్నప్పుడు విచారంతో ఆయన కంఠం రుద్ధమైనది. శ్రీ రామారావుతో తనకు గల సన్నిహిత సంబంధాన్ని గురించి ఆయన చెప్పారు. శ్రీ రామారావు తరజీవిత కాలంలో పతిత జనోద్ధరణకై సాగించిన నిర్మాణాత్మకకృషిని గురించి అరిగె రామస్వామి చెప్పారు.

రామారావు మృతిపట్ల మహాకొన్ని సానుభావవచనాలు పలికినంతమాత్రాన సరిపోదనీ ఆయన కుటుంబానికైనా ఆర్థిక సహాయం చేయాలని చెబుతూ శ్రీ అరిగె రామస్వామి స్వర్గీయ రామారావును తలచుకొని కంటతడి పెట్టారు.

శ్రీ రామారావు పెక్కు వర్ణాంతర వివాహాలు చేయించారని న్యాయశాఖా మంత్రి శ్రీ టి.వి. రాఘవులు చెప్పారు. ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని శ్రీ రాఘవులు కోరారు.

శాసన సభ్యులుగా ఉంటూ మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయవలసిన ఏర్పాటు [illegible] గాని పథకాన్నిగాని ఏర్పాటు చేయాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ మాలె వెంకటనారాయణ ఈ సందర్భంలో సూచించారు.

శ్రీ పావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ చర్మకార పరిశ్రమ అభివృద్ధికి స్వర్గీయ వి. రామారావు చాలా కృషిచేసారనీ అన్నారు. హైదరాబాదులో లోగడవున్న చర్మకార పాలిటెక్నిక్‌ను పునరుద్ధరించి శ్రీ వి. రామారావు పాలిటెక్నిక్ అని నామకరణం చేయాలనీ సూచించారు.

హరిజనులు తదితర దీనజనుల సమస్యలను ఇబ్బందులను శ్రీ వి. రామారావు సానుభూతితో అర్థం చేసుకొని ఈ ఇబ్బందులను తీర్చడానికి ప్రయత్నించేవారనీ ఆయన నిజమైన ప్రజానాయకుడనీ శ్రీమతి ఈశ్వరీ బాయి (కమ్యూనిస్టు) అన్నారు.

శ్రీయుతులు సి. హెచ్. రాజేశ్వరరావు, ఆర్. సత్యనారాయణరాజు, భద్రివిశాల్ పిట్టి, సి. మాధవరావు, డాక్టర్ టి. యస్. మూర్తి, అహ్మద్ హుసేన్, యం. టి. రాజారావు, కటారి ముసుస్వామి, కె. సోమేశ్వరరావు, టి. నాగేశ్వరరావు, కె. యస్. నారాయణ, కె. శాంతయ్య, శ్రీమతి గాడ్ఫ్రే గార్లు స్వర్గీయ రామారావు సేవను ప్రస్తుతించారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్ సభ్యుల భావాలతోతానుఏకీభవిస్తున్నట్టుప్రకటించారు. అనంతరం శ్రీ రామారావు స్మృతిపట్ల గౌరవసూచకంగా సభవారు ఒక నిముషం మౌనం వహించారు.

శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ శాంతప్ప మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూన్న మరొక తీర్మానాన్ని కూడా సభ ఆమోదించినది.

ఈతీర్మానాన్నికూడా రెవెన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజుయే ప్రతిపాదించారు. పావిలాల గోపాలకృష్ణయ్య ఈతీర్మానంపై ప్రసంగిస్తూ గాంధి మహాత్ముడు హరిజనసేవ ప్రారంభించడానికి ఎంతోకాలముందే శ్రీ శాంతప్ప హరిజనోద్ధరణకు ఉద్యమం ప్రారంభించినాడనీ, ఆయన గొప్ప ప్రజాసేవకుడనీ అన్నారు. ఈతీర్మానంపై శ్రీయుతులు సి. హెచ్. రాజేశ్వరరావు, సత్యనారాయణరాజు, శ్రీమతి ఈశ్వరీబాయి, ప్రగడ కోటయ్య, శ్రీ రంగయ్య చెట్టి, పోకుల గున్నయ్య, జి. సి. వెంకన్న, కె. వి. మోహన్రెడ్డి, యం. వి. రాజారావు ప్రసంగించిన తరువాత శ్రీ శాంతప్ప సంతాపానికి చిహ్నంగా సభవారు ఒక నిముషం మౌనం పాటించారు.

ఆకాశవాణి

27-11-1968 బుధవారం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
62.50 మీ (4800 కిలోసై)
ఉ॥ 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు
30.86 మీ (9720 కిలోసై)
మ॥ 11-45 నుండి 12-05 వరకు
మ॥ 12-30 నుండి 2-30 వరకు
62.50 మీ (4800 కిలోసై)
సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఆంగ్లములో వార్తలు6-45భక్తిరంజని: రామదాసకీర్తనం; 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎస్. సీత 7-45గాత్రం 7-55 సూక్తిముక్తావళి 8-00 ఆంగ్లములోవార్తలు 8-15హిందీలోవార్తలు 8-30 ఎస్.ఎల్.ఎస్. శాస్త్రి: పరియిలిన్ 9-00 వాతావరణ సూచన పత్రికా సారాంశ సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళామండలి (స్త్రీలకార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 5-55 స్థానికప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05ప్రాంతీయ వార్తలు 6-15ఉర్దూలో కార్యక్రమము (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 ముఖ్యప్రకటనలు 6-30 వ్యావసాయిక విషయాలు ధరలు, వాతావరణము 7-00 తెలుగులోవార్తలు 7-15 తెలుగుబాట 7-30చిత్రసీమ 7-45 శ్రీదారంగ సమీక్ష 8-00 వాసంతి రచన; ఆర్ కృష్ణమంత 8-30 ఎస్. సీత 9-00 ఆంగ్లములోవార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలే 10-00 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి, పరియిలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

శనివారము మాత్రము
సా॥ 5-55 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

289 మీ (1060 కిలోసై)
2-00 కార్యక్రమ వివరణ, చిత్రపటసే 2-10 ఉర్దూలోవార్తలు 2-20 సుగంసంగీత్ 2-30 ఉన్నతపాఠశాలలకు 2-50 సుగంసంగీత్ 3-00 ప్రసార సమాప్తి.

రా॥ 8-00 శాస్త్రీయ సంగీత 9-15 ప్రసంగము (హిందీ) 8-30సుగంసంగీత 8-40 జానపదగేయాలు 9-00 చిత్రపటసే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలోకార్యక్రమము 10-00 ప్రభా అత్రే 0-30 జనగనమణ, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-00 వందేమాతరం, పత్రికా విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 పాలం పసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ నుండి కిలే 7-45 హిందీపాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-55 స్థానికప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందం 6-30 జానపద గేయాలు 6-45 తెలుగుబాట 7-00 తెలుగులో వార్తలు 7-15పంటసిమలు 7-45 సుబ్బ సంగీత్ 8-00 చిత్రతరంగిణి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండికిలే 9-45 లలిత సంగీతం 10-00 నేదునూరికృష్ణమూర్తి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసారసమాప్తి.

కడప

333.3 మీ (900 కిలోసై)
సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

రవీంద్ర ఆర్ట్ థియేటర్
భగవద్గీతలు
అమర్ - చిలకల్‌గూడ
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నవంబర్ 29 శుక్రవారం ఉదయం 11-00 గం. ఆటతో బ్రహ్మాండమైన విడుదల
పి.ఎస్.ఆర్. పిక్చర్స్
పేదరాసి పెద్దమ్మ కథ

తా:- కాంతారావు, రామకృష్ణ, [illegible] ప్రభాకర్ రెడ్డి, కృష్ణకుమారి, విజయలలిత, రాజశ్రీ [illegible] వగైరా.
అశోక్, రీగల్, బాలాజి - హైదరాబాద్
అజంతా - సికింద్రాబాద్
మరియు: నవీన్ - వరంగల్
—దివ్యదత్త

నేడే చూడండి నేడే చూడండి
మధుర ప్రేమలు- సుమధుర సంగీతాలు- సరిసరిగా కలిసిన నవరస భరిత చిత్రం
తప్పక చూడండి!

నిత్యకళ్యాణం
దీపక్ - హైదరాబాద్
రాజేశ్వర్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
శ్రీదుర్గాకామందిర్ - వరంగల్

Printed by K. R. Pattabhirai, B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.